RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY    తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 167 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం,డిసెంబర్,24,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
| --- | --- | --- | --- | --- | --- |
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 167 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday,December,24,2025 | PAGES : 8 RS : 4/- |




### భారత్-బంగ్లాల మధ్య ఉద్రిక్తతల వేళ

## రష్యా కీలక వ్యాఖ్యలు

**- బంగ్లాదేశ్ స్వాతంత్ర్యద్యోమంలో భారత్ పాత్రను గుర్తు చేసుకోవాలని హితవు**
**- సాధ్యమైనంత త్వరగా భారతదేశంతో సంబంధాలు మెరుగుపర్చుకోవాలని సూచన**
**- ఇరు దేశాల మధ్య స్థిరత్వం కోసం వైరాన్ని వీడాలన్న రష్యా రాయబారి**

ఢిల్లీ,: భారత్ – బంగ్లాదేశ్ ల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు పెరిగిన విషయం విదితమే. అంతర్గత అశాంతితో పాటు ఇటీవలి రాజకీయ పరిణామాల నేపథ్యంలో భారత్ కు బంగ్లాదేశ్ దూరమవుతోంది. భారత్ పట్ల శత్రుభావంతో వ్యవహరిస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ లోని రష్యా రాయబారి అలెగ్జాండర్ గ్రిగొరివిచ్ ఖోజిన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంతో శత్రుత్వంమంచిది కాదంటూ బంగ్లాదేశ్ కు హితవు పలికారు. వైరాన్ని వీడి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని సూచించారు.



### కాంగ్రెస్‌ది పక్కా మాఫియా

## పాలన

**- చెక్‌డ్యామ్‌లను కూల్చేస్తున్న ఇసుక మాఫియా**
**- ప్రభుత్వ కనుసన్నల్లోనే ఈ వ్యవహారం**
**- మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో నడుస్తోంది ప్రజాపాలన కాదు.. పక్కా మాఫియా పాలన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నాడు ఎన్నికల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద బాంబులు వేశారని.. నేడు ఇసుక మాఫియా కోసం ఏకంగా చెక్ డ్యామ్‌ల మీద జెలటిన్ స్టిక్స్‌తో బాంబులు వేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ ఇది మానవ నిర్మిత విధ్వంసం అని మొత్తుకుంటున్నా, ఈ 'చిట్టి నాయుడి' ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని అన్నారు. డ్రిల్లింగ్ మెషీన్లతో హోల్స్ చేసి, జెలటిన్ స్టిక్స్ పెట్టి పేల్చారని ఆయన సాక్ష్యాలతో సహా నిరూపించారని అన్నారు. ఇసుకను దోచుకోవడానికి అడ్డుగా ఉన్నాయని, కోట్ల రూపాయల ప్రజాధనంతో కట్టిన చెక్ డ్యామ్‌లను డైనమైట్లు పెట్టి పేల్చేస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు.

## 50 మంది తొలగింపు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నానాటికీ దిగజారుతుంది. ఇప్పటికే ఒక్క విద్యార్థి కూడా లేని ప్రభుత్వ బడులు తెలంగాణలోనే అధికంగా ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. మరోవైపు సర్కార్ బడుల్లో విధులు నిర్వహించే కొందరు టీచర్లు వేళాపాళా లేకుండా ఇష్టారీతిన సెలవులు పెట్టడంపై రేవంత్ సర్కార్ కీలక చర్యలకు ఉపక్రమించింది. ఇకపై టీచర్లు చెప్పా పెట్టకుండా విధులకు నెల రోజుల పాటు వరుసగా గైర్హాజరైతే వారి ఉద్యోగం శాశ్వతంగా తొలగించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ప్రకటన జారీ చేశారు. సర్కార్ బడుల్లోని ఎఫ్ఆర్ఎస్, మధ్యాహ్న భోజనం అమలు వంటి విషయాలపై డీఈఓలతో తాజాగా ఆన్‌లైన్‌లో సమీక్షించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా ఏయే స్కూళ్లలో ఉపాధ్యాయుల హాజరు ఎంత శాతం ఉందో తెలుసుకునే వెసులుబాటు ఉంది.



### డుమ్మా టీచర్లకు

## రేవంత్ షాక్



### దమ్ముంటే సహకార ఎన్నికలు

## నిర్వహించండి

**- నామినేటెడ్ పద్ధతిలో భర్తీకి సర్కార్ యత్నం**
**- ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం**
**- నల్లగొండలో సర్పంచ్‌ల తో సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**నల్లగొండ,తెలంగాణ దిశ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయయని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు.



### సర్పంచ్‌లకు సిఎం రేవంత్

## శుభాకాంక్షలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటింది. ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు.. మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంచి పాలన అందించి, పంచాయతీలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతారని.. మీరంతా ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో.. నవంబర్ 11,14,17 తేదీల్లో జరిగాయి. ఈఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచింది. మూడు దశల్లో మొత్తం 6821స్థానాల్లో గెలుపొందింది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 3520స్థానాలను కైవసం చేసుకుంది. బీజేపీ 703స్థానాల్లో గెలిచింది. ఇతరులు 1654 స్థానాలను గెలుచుకున్నారు.



### దేశీయ వ్యవస్థలను బీజేపీ ఆయుధాలుగా

## మార్చుకుంది

**బెర్లిన్‌లో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు**

ఢిల్లీ,: భారతదేశంలోని రాజ్యాంగ, ప్రభుత్వ వ్యవస్థలను బీజేపీ తన గుప్పిట్లోకి తీసుకుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. జర్మనీలోని 'హెర్టీ స్కూల్'లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అణచివేయడానికి ఆయుధాలుగా వాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలోని మేధో సంస్థలు, దర్యాప్తు ఏజెన్సీలపై దాడి జరుగుతోందని రాహుల్ ఆరోపించారు. "బీజేపీ నేతలపై ఈడీ, సీబీఐలలో ఒక్క కేసు కూడా ఉండదు. కానీ, ఎవరైతే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారో, వారిపైనే రాజకీయ కేసులు బనాయిస్తున్నారు. ఒక వ్యాపారవేత్త కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, వెంటనే బెదిరింపులు వస్తున్నాయి. దేశ వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేయడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ఈ సంస్థలను నిర్మించిందని, వాటిని దేశ ఆస్తులుగా చూసిందే తప్ప, పార్టీ సొత్తుగా భావించలేదని ఆయన గుర్తు చేశారు. భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్న రాహుల్.. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల దొంగతనం జరిగిందని మరోసారి ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ గెలిచినప్పటికీ ఫలితాలను మార్చేశారని, మహారాష్ట్ర ఎన్నికలు కూడా పారదర్శకంగా జరగలేదని ఆయన విమర్శించారు.



## గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

**- జాతీయ భద్రత కోసమేనని కుంటిసాకులు**

వాషింగ్టన్, డిసెంబర్ 23: డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమించడం పై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్ స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు.




### మావోయిస్టు పార్టీకి

## మరో భారీ ఎదురుదెబ్బ

### డీజీపీ ఎదుట 22 మంది సరెండర్

**భద్రాచలం,తెలంగాణ దిశ :** మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశా మల్కాన్‌గిరి జిల్లాలో మంగళవారం 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఒడిశా డీజీపీ వైబీ ఖురానీ, ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో లొంగిపోయారు. సరెండర్ సందర్భంగా మావోయిస్టులు తమ వద్ద ఉన్న 9 తుపాకులు, 150 రౌండ్ల మందుగుండు సామాగ్రి, 20 కిలోల పేలుడు పదార్థాలు, 13 ఐఈడీలు, జెలటిన్ స్టిక్స్, ఇతర వస్తువులు అప్పగించారు. లొంగిపోయిన మావోయిస్టులలో 19 మంది ఒడిసాకు చెందిన వారు, ఇద్దరు ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీకి చెందినవారు ఉన్నారని పోలీసులు తెలిపారు.



### 29 నుంచి అసెంబ్లీ

## సమావేశాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** అసెంబ్లీ సమావేశాలు ఈనెల 29 నుంచి మొదలు కానున్నాయి. సమావేశాల్లో కృష్ణా, గోదావరి జలాల అంశమే ప్రధాన అజెండా కావాలి. అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ హయాంలో జరిగిన అన్యాయాన్ని ఎండగడదాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాల కారణంగా సాగు జలాల విషయంలో తెలంగాణ కోల్పోయిన హక్కులను ప్రజలకు తెలియజేద్దాం' అని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అవసరమైతే సభలోనే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన మంత్రులతో సమావేశమయ్యారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో సర్కారు వైఫల్యం




- రెండేళ్ళలో ప్రభుత్వం చేసింది శూన్యం - పాలకుల ప్రకటనలే తప్ప పరిష్కారం లేదు - జర్నలిస్టులకు అన్యాయం చేసే జీవోలెందుకు
- అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడక - జీవోను వెంటనే సవరించాలి - కొత్త అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**సూర్యాపేట, డిసెంబర్ 23, (తెలంగాణ దిశ) :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిన మేలు శూన్యమని అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రెండేళ్ల తర్వాత ప్రభుత్వం ఆగమేఘాల మీద జారీ చేసిన అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడకగా ఉందని అన్నారు. అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 జర్నలిస్టులకు అన్యాయం చేసేదిగా ఉందని,జర్నలిస్టులకు అన్యాయం చేసే ఇలాంటి జీవోలెందుకని ప్రశ్నించారు. ఈ జీవోను వెంటనే సమీక్షించి సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో ద్వారా కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు జరుగుతుందని, మెజారిటీ జర్నలిస్టులకు, ముఖ్యంగా చిన్న పత్రికల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో ద్వారా ప్రభుత్వం చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239కు ఈ జీవోకు పెద్ద తేడా ఏమీ లేదని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న, మధ్య తరహా పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని, లేదంటే పూర్తిగా సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చ రెండేండ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. విభిన్న ప్రకటనలతో రెండేళ్లుగా జర్నలిస్టులను అయోమయానికి గురిచేశారని, కమిటీల పేరుతోసమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేశారని అన్నారు. జర్నలిస్టులను మభ్యపెట్టేందుకు తప్పుడు ప్రకటనలు చేయడం సరైంది కాదని, ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించకపోవడం శోచనీయమని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ఊసే లేదని,సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే హామీ నుంచి తప్పించుకుంటున్నదని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం తగదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేపడతామని ఆయనహెచ్చరించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ,పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న జర్నలిస్టుల పెన్షన్ స్కీం, మన రాష్ట్రంలో అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలు మరింతచితికిపోతున్నాయని, అడ్వర్టయిజ్మెంట్లు లేక,రావాల్సిన బిల్లులు రాక పత్రికలు మనుగడ సాగించలేకపోతున్నాయనిఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల ఒకటో తేదీన రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట తాము ధర్నా చేయడం వల్ల ఆగమేఘాల మీద అక్రెడిటేషన్ల జీవోజారీ చేసిందని, మిగతా సమస్యలపై ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. ఫెడరేషన్ జిల్లా మాజీ కార్యదర్శి పాల్వాయి జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లాఅడ్‌హక్ కమిటీ ఏర్పడింది.కమిటీ అధ్యక్షుడిగాపాల్వాయి జానయ్య, కో-కన్వీనర్లుగా ముషంహరి, లింగాల సాయి, శ్రీరాముల కృష్ణ, దోరేపల్లి శ్రీనివాస్,తాండారుపల్లి శ్రీనివాస్,నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్ (ప్రభు),ఒగ్గుసోమన్న,కొంగలసతీష్, షేక్ నజీర్, వంగాల వెంకన్నతదితరులు నియమితులయ్యారు. ఈకమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు,జిల్లా మహాసభలు జరుగుతాయని ఫెడరేషన వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు.

## బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- ఈసీఐఎల్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన






**కుషాయిగూడ, డిసెంబర్ 23, (తెలంగాణ దిశ) :**బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న దాడులు, హత్యలు, దోపిడీలు, దేవాలయాల విధ్వంసాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ తీవ్రంగా ఖండించాయి. అవామీ లీగ్ మద్దతుదారులనే కారణంతో హిందువులను లక్ష్యంగా చేసుకుంటూ అల్లరి మూకలు హింసకు పాల్పడుతున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. చారిత్రక వారసత్వానికి ప్రతీకగా ఉన్న పలు దేవాలయాల ధ్వంసం ఆందోళనకరమన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఈసీఐఎల్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బంగ్లాదేశ్ జిహాదీల దిష్టిబొమ్మను దహనం చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడైనా హిందువులకు అన్యాయం జరిగితే భారతదేశం స్పందించాల్సిందే అన్న భావనను బలంగా వినిపించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ రాష్ట్ర కో%--%కన్వీనర్ శ్రీకాంత్, బిజెపి నాయకులు చల్ల ప్రభాకర్, కార్తీక్, సుమంత్, గణేష్ ముదిరాజ్, సంధ్య రెడ్డి, వెంకట చలం, సంపత్ రావు, రజనీకాంత్ రెడ్డి, ప్రభాకర్, శ్రీకాంత్, సాకేత్ అరుణ్, శ్రీధర్, సందీప్, విశాల్‌తో పాటు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ సంఘాలు, బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత కేసీఆర్ దే...

- టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు



**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 23, (తెలంగాణ దిశ)** :తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నేటిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని టీటీడీ పీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమిటో చెప్పుకోలేక మీ రాజకీయ ఎదుగుదలకు కారణమైన చంద్రబాబు నాయుడును విమర్శించడం అవివేకం అన్నారు. 2009 మహబూబ్ నగర్ ఎన్నికల సమావేశంలో మీరు చెప్పిన మాటలు మరిచిపోయారా అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పెట్టిన బడ్జెట్ కుక్క తోక అన్న నీవు చంద్రబాబు నాయుడును చూసి నేర్చుకోవాలి అన్న విషయం మర్చిపోయారా అని నిలదీశారు. తెలంగాణలో తెలుగు దేశం పార్టీ పంచాయతీలు గెలిచే సరికి ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చి కేవలం తెలుగు దేశం పార్టీ నీ టార్గెట్ చేయడం సమంజసం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 13 సంవత్సరాలైనా ఇంకా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును విమర్శించడం కల్వకుంట్ల కుటుంబానికే చెల్లిందన్నారు. 2023లో నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన సందర్భంలో కేసులు నమోదు చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారానికి దూరం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలదేనని అన్నారు. తెలంగాణలో ఉన్న అనేక సమస్యలపై పోరాటం చేయకుండా తెలుగుదేశం పార్టీపై అక్కస్ వెళ్లగడం మీకే చెల్లిందన్నారు. జాతీయ స్థాయిలో చక్రాలు తిప్పుతా.., బొంగరాలు తిప్పుతా అని చెప్పి బొక్క బోర్ల పడి ఫామ్ హౌస్ కు పరిమితమైన సంగతి మరచిపోవద్దన్నారు. తెలుగు దేశం పార్టీ బిక్షతో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన విషయం మర్చిపోవద్దన్నారు. 2019 లో వైఎస్ జగన్ ను అధికారంలోకి తీసుకు రావడం కోసం ఎన్నో కుయుక్తులకు పాల్పడ్డారు తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు.అధికార ధనదాహంతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన నీవా విజనరీ లీడర్ నీ తిట్టేది అని ఆయన ప్రశ్నించారు. ఖబడ్దార్ కేసీఆర్ నోరు అదుపులో ఉంచుకుని మాట్లాడాలని, లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## ప్రభుత్వ అధికారికో న్యాయం.. విలేఖరికి ఓ న్యాయమా..?

- రాజ్యాంగం అందరికీ సమాన హక్కు కల్పించింది కదా..
- రిపోర్టర్ ని దూషించిన డిప్యూటీ కమిషనర్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు
- వివరణ కోరితే బెదిరింపులకు పాల్పడ్డ ముషీరాబాద్ డిసి రామాంజనేయులు రెడ్డి

**సికింద్రాబాద్, డిసెంబర్ 23, ( తెలంగాణ దిశ) :** అవినీతి అక్రమాలపై వివరణ కోరినందుకు ఓ జర్నలిస్టును ముషీరాబాద్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతూ దురాషేలాడిన విషయం పై గ్రేటర్ హైదరాబాద్ రిపోర్టర్లు చిలకలగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం వృత్తి రీత్యా అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేసినా లేక ఏదైనా సమస్య కాని అవినీతి అక్రమాలు కానీ అధికారుల దృష్టికి వేము తీసుకువెళ్లినప్పుడు తిరిగి వాళ్ళని దానికోసం వివరణ అడగడం సహజమని అలా అడిగినందుకు జిహెచ్ఎంసిలో ఉన్నత అధికారి అయ్యుండి తన స్థాయిని మరిచి ఓ డిప్యూటీ కమిషనర్ రిపోర్టర్ను ఇష్టరాజ్యాంగ దూషించటంతో పాటు బెదిరింపులకు పాల్పడినందుకు యావత్ జర్నలిస్టులోకం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే ఓ అధికారిని ఓ రిపోర్టర్ తిట్టి ఉంటే ఇప్పటి వరకే కేసు నమోదు చేసి రిపోర్టర్ ను అరెస్టు చేసే వారిని అలాంటిది రిపోర్టర్లను తిట్టిన మున్సిపల్ ఉన్నత అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.



## షాపూర్‌నగర్ మార్కెట్ వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తా

- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23, (తెలంగాణ దిశ)** :షాపూర్‌నగర్ మార్కెట్‌లో కూరగాయలు, పండ్ల వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు కూన రఘు గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా షాపూర్‌నగర్ మార్కెట్ పరిసరాల్లో పాదచారులు రోడ్లు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాపారులు తెలిపారు. ముఖ్యంగా మార్కెట్ వద్ద జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని, అలాగే వ్యాపారులకు అనవసర ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసుల చర్యల్లో సానుకూల మార్పులు తీసుకురావాలని వినతిపత్రం ద్వారా కోరారు. వ్యాపారుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ వ్యాపారులు కల్లు రామ్, పన్నా లాల్, బలరాం, షఫీ, చాంద్, బిల్లా రవి, భాస్కర్, రాకేష్ భాటి, బల్ దేవ్, శ్రీనివాస్, మోజీ రామ్ భాటి తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఉమాగౌరీ





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23, (తెలంగాణ దిశ)** :మాతృ మరణాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సి ఉమాగౌరీ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం మాతృ మరణాలకు గల కారణాలను సమగ్రంగా విశ్లేషించారు. ఇటీవల జిల్లాలో ఇటీవల నమోదైన మూడు మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని గాజులరామారం యుపిహెచ్ సి, నారపల్లి పిహెచ్ సి, చర్లపల్లి యుపిహెచ్ సి పరిధిలోని మెడికల్ ఆఫీసర్లతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉమాగౌరి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను నమోదు చేసే దశలోనే క్లిష్టమైన గర్భధారణ కేసులను ముందుగా గుర్తించాలని సూచించారు. వారికి అవసరమైన ప్రణాళిక మేరకు నిరంతర పర్యవేక్షణతో మాతృ మరణాలను నివారించవచ్చునని సూచించారు. ఈ విషయంలో వైద్య సిబ్బంది అందరూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు.ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి జిజిహెచ్ గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి లత, మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గీత, డాక్టర్ సత్యవతి, డాక్టర్ లావణ్య, డాక్టర్ కౌశిక్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి వసంత, సెక్షన్ ఇంచార్జీ సునందతో పాటు సంబంధిత కేసులకు చెందిన డాక్టర్లు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు హాజరయ్యారు.

## తల్లి లాంటి పార్టీపై అవాకులు చవాకులా.... ఖబర్దార్ కేసీఆర్



**ఏఎస్ రావునగర్ డిసెంబర్ 23 (తెలంగాణ దిశ)** :తెలుగు దేశం పార్టీలో రాజకీయ ఓనమాలు నేర్చుకొని అనేక పదవులు అనుభవించి కన్న తల్లి లాంటి పార్టీని, పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని టీటీడీపీ నాయకులు కాప్రా మాజీ కౌన్సిలర్ గడ్డమీది రాములు యాదవ్ హెచ్చరించారు.ఫామ్ హౌస్ నాయకుడు కేసీఆర్ వాక్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఖబడ్దార్ కేసీఆర్ నోరు అదుపులో ఉంచుకుని మాట్లాడు లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్ మాట్లాడుతూ ఫామ్ హౌస్ లో నుంచి బయటకు వచ్చి మూడు గంటలు ప్రెస్ మీట్ లో స్థానిక సమస్యల మీద కాకుండా హైటెక్ సిటీ ప్రదాత నారా చంద్రబాబు నాయుడుపై అవాకులు చవాకులు మాట్లాడటం సహించబోమని అన్నారు. తెలుగు నాడు స్టూడెంట్ పెడరేషన్ తరుపున తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు గోబేరు రమేష్, బొక్కా వెంకటేశ్వరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బస్సుల ప్రమాదానికి కారణం ఏమిటీ..?

ఆర్థిక స్థిరత్వం ఉన్నవారు కార్లు కొనుగోలు చేస్తారు. సుదూర ప్రాంతాలలో ప్రయాణం చేయడానికి కార్ల మీదనే వెళుతుంటారు. మధ్యతరగతి, పేద వర్గాలకు చెందినవారు మాత్రం ఆర్టీసీ బస్సులోనే వెళ్తారు. నేటి కాలంలో కూడా పేదలకు, మధ్యతరగతి వారికి ఆర్టీసీ బస్సులు అనేది అత్యంత నమ్మకమైన ప్రయాణ సాధనాలుగా ఉన్నాయి. పైగా ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల చాలామంది మహిళలు బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ బస్సులను సుశిక్షితులైన డ్రైవర్లు నడుపుతారు. అందువల్లే చాలామంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయడానికి ఇష్టపడుతుంటారు. పైగా ఇటీవల కాలంలో ప్రైవేటు బస్సులలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న నేపథ్యంలో చాలామంది ఆర్టీసీ బస్సులనే నమ్ముతున్నారు. ఆర్టీసీ బస్సులను డ్రైవర్లు సమర్థవంతంగానే తోలుతున్నప్పటికీ.. బిజీ రోడ్లమీద ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ఆర్టీసీ బస్సులు ప్రమాదానికి గురవుతున్నాయి. సోమవారం మిర్జాగూడ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురి కావడానికి ప్రధాన కారణం కంకరలోడుతో వస్తున్న టిప్పర్. ఈ రోడ్డు మీద ఉన్న గుంతను తప్పించబోయి కంకరలోడు టిప్పర్ డ్రైవర్ ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. రెండు వాహనాలు కూడా విపరీతమైన వేగంతో ఉ ండడం.. టిప్పర్ బస్సును అత్యంత వేగంగా ఢీకొట్టడంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉంది. టిప్పర్ ఢీ కొట్టిన నేపథ్యంలో ఆర్టీసీ బస్సును తోలుతున్న డ్రైవర్ అక్కడికక్కడే చనిపోయాడువారం రోజుల వ్యవధిలోనే రెం డు బస్సు ప్రమాదాలు రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు.. ప్ర భుత్వాల నిర్లక్ష్యానికి పరాకాష్ఠగా నిలిచా యి. కర్నూలు అగ్నిప్రమాదంలో 19 మంది, చేవెళ్ల ఆర్టీసీ దుర్ఘటనలో 20కి పైగా మరణించడంగ్రాంతి కలిగించే అంశం. ప్రజాకర్షక ఉద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలు, వాటికి అనుగుణంగా మౌలిక వస తులు, రవాణా వ్యవస్థను సిద్ధం చేయకపోవడం వల్లనే ఈ దుర్ఘటనలు సంభవిం చాయి. ఒకవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తూ, మరోవైపు పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడపకపోవడం ఆర్టీసీ సంస్థ తీవ్ర వైఫల్యంగా పేర్కొనవచ్చు. సోమవారం చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డ ప్ర మాదంలో మరణాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం, ఆర్టీసీ బస్సులో ఓవర్‌లోడింగ్ ఉండటమే. ఉచిత ప్రయాణ పథకం ద్వారా బస్సులలో రద్దీ విపరీతంగా పెరిగినప్పటికీ, సంస్థ అదనపు సర్వీసులను నడ పడానికి బదులు, ఉన్న బస్సుల్లోనే సీటిం గ్ సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటుంది. ప్రజా రవాణా వ్యవ స్థ నిబంధనల ప్రకారం ఇది స్పష్టమైన ఉల్లంఘన. ప్రయాణికులకు భద్రత కల్పించడంలో ఆర్టీసీ విఫలమైంది. ఈ ఓవర్‌లో డింగ్‌కు బాధ్యులైన అధికారులపై, సిబ్బందిపై తక్షణమే నియమాలను అనుసరించి చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ బస్సు ప్రమాదానికి మరో కీలక కారణం.. జాతీయ రహదారి (ఎన్‌హెచ్) విస్తరణ పనులు ఏళ్ల తరబడి నిలిచిపోవడం. రద్దీగా ఉండే ఈ మార్గాన్ని ఇరుకుగా ఉంచడం, మౌలిక సదుపాయాల లోపాన్ని తెలియజేస్తోంది. స్థానిక రాజకీయ వివాదాలు, పర్యావరణ అనుమతుల సాకులతో రోడ్డు పనులను పెండింగ్‌లో ఉంచడం అనేది అధికారుల విధుల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోంది. ఓవర్‌లోడింగ్‌తో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు, ఇరుకు రోడ్డుపై అతివేగంతో వచ్చి న లారీని ఢీకొనడం.. ఈ ప్రమాదం పాల నా వైఫల్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు ను టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో 19 మంది మరణించారు. అయితే ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు కొత్తేమీ కాదు. ఇప్పటివరకు చేవేళ్ల రహదారిపై చోటుచేసుకున్న ప్రమాదాల్లో 200 మంది మృతి చెందగా.. 600 మంది గాయాలపాలయ్యారు. అసలు ఆ రోడ్డుపై ఎందుకిలా ప్రమాదాలు జరుగుతున్నాయనేది ప్రశ్నార్థకంగా మారిపోయింది. నిజానికి ఎన్ హెచ్ 163 అప్పా జంక్షన్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణం ప్రతిపాదన ఉంది. అయితే, ఈ రహదారికి ఇరు వైపులా చెట్లు ఎక్కువగా ఉండటంతో గ్రీన్ ట్రైబ్యునల్ అనుమతుల జాప్యంతో నిర్మాణాలకు బ్రేక్ పడుతోంది. హైదరాబా ద్- ఎన్‌హెచ్ 163 (చేవెళ్ల రోడ్డు)లో గత ఐదేళ్లలో మేజర్ యాక్సిడెంట్స్ చాలానే అయ్యాయి. ఇరుకైన రోడ్లు, షార్ప్ బెండ్స్, ఓవర్‌లోడ్ టిప్పర్లు, రాంగ్-సైడ్ డ్రైవింగ్ కారణంగా ప్రతి నెలా ఒకటి రెండు ఘోరాలు జరుగుతూనే వస్తున్నాయి. సోమవారం ప్రమాదానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగం కారణమైతే, గతేడాది డిసెంబర్ 2వ తేదీన ఆలూరు గేట్ దగ్గర వేగంగా వస్తున్న లారీ కూరగాయల వ్యాపారులపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోగా, పది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఇలా 2018 నుంచి జరి గిన వివిధ ప్రమాదాల్లో ఇప్పటి వరకూ 200 మందికి పైగా చనిపోయారు. ఆరు వందల మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. కర్నూలు బస్సు అగ్నిప్రమాదం వెనుక ప్రైవేటు రవాణా సంస్థల అక్రమ ధోరణి స్పష్టంగా ఉంది. అనుమతులు లేకుండా బస్సు రూపకల్పనను మార్చడం, అత్యంత మండే స్వభావం గల వస్తువులను తరలించడం అనేది చట్టపరంగా నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, నేరపూరితమై న చర్య. ప్రయాణికులకు భద్రత కల్పించే కనీస నిబంధనలను, అగ్ని నిరోధక ప్రమాణాలను విస్మరించినందుకు ఆ సంస్థలపై ఉక్కుపాదం మోపాలి. ఈ అక్రమాలకు పాల్పడే సంస్థలపై లైసెన్స్‌ల రద్దుతో పా టు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. చేవేళ్ల ఘటనలో ఉచిత బస్సు ప్రయాణం పేరుతో పథకం తీసుకొచ్చిన ప్రభుత్వానిపై నిందను వేయలేం. ఎందుకంటే ప్రయాణికుల భద్రతను చూసుకోవాల్సింది ఆర్టీసీ సంస్థ. కొత్త బస్సులు కొనుగోలు చేశామని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ ఆర్టీసీ మాత్రం రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో అదనంగా బస్సు సర్వీసులు పెంచడంలో మీనమేషా లు లెక్కిస్తున్నది. అయితే చేవేళ్ల ప్రమాదంలో బస్సు డ్రైవర్ తప్పు లేదని ఆర్టీసీ యాజమా న్యం పేర్కొనడం గమనార్హం. టిప్పర్ అతివేగంగా దూసుకురావడంతో బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు వెల్లడించింది. ఆర్టీసీ సంస్థ తమకు అందుబాటులో ఉన్న తక్కువ బస్సులతోనే ఎక్కువ లాభాలు పొందాలనుకోవడం క్రూరమైన చర్య కిందకు వస్తుంది. ఈ రెండు దుర్ఘటనల విషయంలో ప్రభుత్వం తక్షణమే ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలి. రద్దీని నియంత్రించడంలో విఫలమైన ఆర్టీసీ అధికారులపై, రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యానికి కారణమైన ఇం జినీరింగ్ అధికారులపై చట్టపరమైన చ ర్యలు తీసుకోవాలి. ప్రైవేటు సంస్థల అక్రమాలను అరికట్టడంలో విఫలమైన రవా ణా శాఖ అధికారులపై కూడా జవాబుదా రీతనం విధించాలి. కేవలం పరిహారాలు ప్రకటించడం కాకుండా, ప్రాణ నష్టానికి కారణమైన వారిపై కఠిన శిక్షలు విధించ డం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా నివారించగలం. ప్రభుత్వాలు త క్షణమే స్పందించి, చేవెళ్ల వద్ద నిలిచిపోయి న జాతీయ రహదారి విస్తరణ పనుల ను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టా లి. ఆర్టీసీ సంస్థ తమ సిబ్బందికి భద్రతా నిబంధనలపై శిక్షణ ఇవ్వాలి. అలాగే పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసి, అదనపు సర్వీసులను నడపాలి. రోడ్డు భద్రతను అత్యంత ముఖ్యమైన పాలనా అంశంగా గుర్తించాలి.

# ఇందిరమ్మ క్యాంటీన్ లో ఐదు రూపాయలకే అల్పాహారం

## పీయేసీ ఛైర్మన్ అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 23, (తెలంగాణ దిశ):** ఇందిరమ్మ క్యాంటీన్లలో రూ.5 రూపాయలకే రుచికరమైన అల్పాహారం అందుతోందని పీయేసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీ (మియాపూర్ చౌరస్తా)లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లో 5.రూపాయలకే ఆలాహారం పథకాన్ని డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి, రవి కుమార్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇందిరమ్మ క్యాంటీన్లలో రుచికరమైన టిఫిన్ కూడా అందుబాటులోకి రానుందని, పేదవారు ఉదయం పూట అర్ధాకలితో ఉండకూడదని తెలంగాణ ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆలాహారం పథకం ప్రవేశపెట్టారన్నారు. ప్రతిరోజూ ఉదయం




ఏడు గంటల నుంచి 10 గంటల వరకు ఇడ్లీ, పూరీ, వడ, ఉప్మా, పొంగల్ వంటి టిఫిన్లను ప్రజలకు అందించనున్నారన్నారు. ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్లు ఎంత గానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల పరిసర ప్రాంత వాసులు, ప్రయాణికులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పేదలు ఆకలితో అలమటించొద్దనే ఏకైక ఉద్దేశంతో నగరంలో రాష్ట్ర ప్రభుత్వం మరి కొన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### గాంధీని కలిసిన హిల్స్ కాలనీ అసోషియేషన్ సభ్యులు

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెలోఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఆయన ఘనంగా సన్మానించి అభినందించారు.

### ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద కాలనీలో చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో పాస్టర్ డి. కిషోర్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కేక్ చేసి పంపిణీ చేశారు. క్రైస్తవ సోదరులకు ఈ సందర్భంగా ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉ ప్పలపాటి శ్రీకాంత్ పాస్టర్ల తో కలిసి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.



# ఆర్థిక వ్యవస్థకు సరికొత్త రూపాన్నిచ్చిన పీవీ నర్సింహ్మారావు

## - టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 (తెలంగాణ దిశ) :** సరళీక ృత విధానాలతో ఆర్థిక వ్యవస్థకు పొంచివున్న ప్రమాదం నుండి గట్టెక్కించి, దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనీకుడు దివంగత పీవీ నర్సింహారావు అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కొనియాడారు. తెలంగాణ ముద్దు బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడాకాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని జాతీయ ఆర్థిక సంస్కరణల దిశగా నడిపిన గొప్ప నాయకుడు అని అన్నారు. దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ధైర్యంగా బాధ్యతలు స్వీకరించి, భారత దేశ భవిష్యత్తుకు ద ృఢమైన పునాది వేసిన మహానేత అన్నారు. ఆర్థిక సంస్కరణలతో భారతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన దూరద ృష్టి గల నాయకుడన్నారు. దేశ చరిత్రను మార్చిన, అమర నాయకుడికి వర్ధంతి సందర్భంగా శతకోటి నివాళులు తెలిపారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





### ప్రజా సంక్షేమానికి ఇందిరమ్మ క్యాంటీన్లు నిదర్శనం

ఇందిరమ్మ క్యాంటీన్‌లు ప్రజల సంక్షేమానికి, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలుస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రజాహిత పాలనకు ఒక ఉదాహరణగా నిలుస్తున్నా యని వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాత ృ శ్రీ నగర్ మియాపూర్ ఎక్స్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ ను చందానగర్ డిప్యూటీ కమీ షనర్ శశిరేఖ, ప్రాజెక్టు ఆఫీసర్ విజయ లక్ష్మి, హెల్త్ ఆఫీసర్ రవి, నియోజకవర్గ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి ప్రారంభించారు. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడు తూ ఇందిరమ్మ క్యాంటీన్‌లు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమమని అన్నారు. ఈ క్యాంటీన్‌ల ద్వారా పేదలు, కూలీలు, వలస కార్మికులు, నిరుద్యోగులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు తక్కువ ధరకే శుభ్రమైన పోషకాహారం అందిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ క్యాంటీన్ ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో ఉపాధి కల్పన అందించడం, ఈ కార్యక్రమం ఘనత అని చెప్పారు. తక్కువ ధరలకు నాణ్యమైన భోజనం అందించడం, ఆరోగ్య ప్రమాణాలకు ప్రాధాన్యత, ఆకలి తీర్చడంతో పాటు పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం ద్వారా పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా కార్మికులకు ఎంతో ఉ పయుక్తం కానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్, రవీందర్ రెడ్డి, వీరేందర్ గౌడ్, కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివ రావు, శేఖర్ ముదిరాజ్, లక్ష్మణ్, గంగల గణేష్, రాంచందర్ గౌడ్, రవి కుమార్, షరీఫ్, సుదర్శన్, ముజీబ్, వాసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ స్టోరీ అందరికీ ఆదర్శం

సామాజిక, మానవ వికాసంలో అలాగే అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చదగిన ఆరోగ్య సంరక్షణా వ్యవస్థల్లో అద్భుతమైన రికార్డు కేరళ స్వంతం. అటువంటి కేరళ తాజాగా 69వ రాష్ట్రావతరణ రోజైన నవంబరు 1న మరో మైలు రాయిని కైవసం చేసుకుంది. దుర్భర దారిద్ర్య నిర్మూలన రికార్డును సాధించింది. పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా రూపొందించిన కార్యక్రమంతో%ా% స్థానిక స్వపరిపాలనా సంస్థల నేతృత్వంలో పలు సంస్థల ప్రమేయంతో, మరోవైపు విస్తృత స్థాయిలో ప్రజా ప్రాతినిధ్యంతో నాలుగేళ్ళ పాటు చేసిన కృషి ఫలితంగా ఈ విజయం సాధ్యమైంది. 2021 మే లో రెండవసారి పినరయి విజయన్ నేతృత్వంలో ఏర్పడిన ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం తొలి మంత్రివర్గ సమావేశంలో తీవ్ర పేదరిక నిర్మూలనా కార్యక్రమం (ఇపిఇపి) ప్రారంభించింది. కేరళలోని ప్రజా అభివృద్ధి కార్యక్రమాలకు, వికేంద్రీకరణ ప్రణాళికలకు ప్రాధాన్యతనిచ్చిన వరుస ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాలకే ఆ ఘనత దక్కుతుంది. వీటి ఫలితంగానే 1973-74లో 59.8 శాతంగా వున్న పేదరికం 2011-12లో 11.3 శాతానికి తగ్గిపోయింది. జనాభా నిష్పత్తిని బట్టి కేరళలో పేదరికం అతి తక్కువగా వుందని నీతి ఆయోగ్‌కి చెందిన జాతీయ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (2023) పేర్కొంది. కేరళ జనాభాలోని కేవలం 0.55 శాతం మంది మాత్రమే పలు రకాలుగా పేదలు-ఇది జాతీయ సగటు 14.96 శాతం కన్నా బాగా తక్కువ. ఎవరికి వారు స్వయంగా నమోదు చేయించుకునే పద్ధతిపై ఆధారపడడానికి బదులుగా, ప్రభుత్వం దాదాపు 4 లక్షల మంది సుశిక్షితులైన ఎన్యూమరేటర్లను నియమించింది. వీరికి చురుకుగా పని చేసే స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ, కుటుంబశ్రీ వర్కర్లు తోడయ్యారు. వీరందరూ కలిసి నిరుపేదలను గుర్తించారు. పలు దశల్లో, స్థాయిల్లో పరిశీలనలు, గణనలు పూర్తయిన అనంతరం, తీవ్ర పేదరికంలో వున్న 64,006 కుటుంబాలను గుర్తించారు. ఈ కుటుంబాల్లో మొత్తంగా 1,03,099 మంది వున్నారు. వీరిలో చాలామందికి కనీస పత్రాలు, కార్డులు కూడా లేవు. వీరందరినీ కూడా ఆహారం, ఆరోగ్యం, జీవనోపాధి మార్గాలు, వుండేందుకు ఇలు.. ఈ నాలుగు అంశాలను ప్రామాణికంగా పెట్టుకుని గుర్తించారు. ఇటువంటి భిన్నమైన అవసరాలకు ఒకేరకమైన పరిష్కారం సరిపోదు. అందువల్ల సంక్షేమ పాలనలోనే ఒక ప్రయోగం చేపట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. గుర్తించిన ప్రతీ కుటుంబానికి వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక సూక్ష్మ ప్రణాళికలను రూపొందించారు.

అలాగే గుర్తింపు పత్రాలు ఇవ్వడం, ఇళ్ళు కట్టించి ఇవ్వడం, జీవనోపాధులు కల్పించడం, రెగ్యులర్‌గా మందులు, భోజనం, ఉ పశమన చర్యలు, కొన్ని కేసుల్లో అవయవాల మార్పిడి వంటి పలు రకాల కీలకమైన తోడ్పాటును కూడా ప్రభుత్వం అందించింది. పేదరికంపై పోరాటమన్నది ఎప్పటికీ అంతమంటూ లేని ఒక కర్తవ్యం. తీవ్ర పేదరికాన్ని (ముఖ్యంగా గిరిజన జనాభా దుస్థితికి సంబంధించి) నిర్మూలించాలనే వాదనపై విమర్శలు తప్పించుకోలేని వి.



## పొట్లకాయలు అంటే ఇష్టం లేదని దూరం పెడుతున్నారా..

# ఈ లాభాలను కోల్పోతారు..

పొట్ల కాయలు అంటే చాలా మందికి అంతగా నచ్చవు. వీటిని తినేందుకు అధిక శాతం మంది విముఖతను వ్యక్తం చేస్తుంటారు. ఇవి ఉండే కలర్, వీటి షేప్, టేస్ట్ వల్ల ఈ కాయలను తినేందుకు చాలా మంది అంతగా ఆసక్తిని చూపించరు. కానీ పొట్లకాయలను తినకపోతే అనేక లాభాలను కోల్పోయినట్లే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పొట్లకాయలను కేవలం ఇండియాలోనే కాక పలు ఆసియా దేశాల వాసులు కూడా తింటారు. పొట్లకాయలతో చాలా మంది కూర చేస్తుంటారు. పెరుగు లేదా పాలతో కలిపి పొట్లకాయలను వండి తింటారు. ఈ కూర ఎంతో రుచిగా ఉంటుంది. పొట్లకాయలను జ్యూస్‌లా చేసి రోజూ ఉదయం ఒక కప్పు మోతాదులో తాగుతుంటే అనేక లాభాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గేందుకు..: పొట్లకాయల్లో క్యాలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. ఈ కాయలతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. పొట్లకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. షుగర్ లెవల్స్‌ను నియంత్రిస్తుంది. పొట్లకాయల్లో ఉండే ఫైబర్ కారణంగా ఈ జ్యూస్‌ను తాగితే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. పొట్లకాయల్లో మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లు, మినరల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి.

రోగ నిరోధక శక్తికి..: పొట్లకాయల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ కాయల్లో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. చర్మాన్ని సంరక్షించే కొల్లాజెన్‌ను అధికంగా ఉత్పత్తి చేస్తుంది. పొట్లకాయల్లో అనేక బి విటమిన్లు ఉంటాయి. థయామిన్, రైబోఫ్లేవిన్, నియాసిన్ వంటివి ఈ కాయల్లో అధికంగా ఉంటాయి. ఇవి శరీర మెటబాలిజంను పెంచుతాయి. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడేలా చూస్తాయి. పొట్లకాయలను తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో హైపో గ్లైసీమిక్ గుణాలు ఉంటాయి. ఇవి షుగర్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయి. కనుక డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతాయి.

లివర్ ఆరోగ్యానికి..: పొట్లకాయల్లో అనేక విటమిన్లు, బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పొట్లకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్ నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఈ కాయల్లో ఉండే డైయురెటిక్ గుణాలు శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో శరీరం డిటాక్స్ అవుతుంది. పొట్లకాయల్లో హెపాటో ప్రొటెక్టివ్ లక్షణాలు ఉంటాయి. అందువల్ల ఈ కాయల జ్యూస్‌ను రోజూ తాగుతుంటే లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. ఇలా పొట్లకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటున్నా లేదా వాటి జ్యూస్‌ను రోజూ తాగుతున్నా అనేక లాభాలను పొందవచ్చు.

# బ్లూ ఇయర్ అంటే ఏమిటి?



మా బాబుకు మూడేండ్లు. హుషారుగా ఉండేవాడు. చక్కగా మాట్లాడేవాడు. కానీ,ఈ మధ్య పిలిస్తే పలకడం లేదు. కొంచెం గట్టిగా పిలవాల్సి వస్తున్నది. డాక్టర్‌కు చూపిస్తే లోపల నీరు చేరింది. 'బ్లూ ఇయర్' ప్రాబ్లమ్ అన్నారు.దీనికి ఆపరేషన్ అవసరమా మందులతో తగ్గుతుందా?మామూలుగా మధ్య చెవిలో (కర్ణభేరి పొర లేదా టింపానిక్ మెంబ్రేన్ వెనుక) నీరు చేరుతుంది. ధ్వని తరంగాలు సరిగా ప్రసరించకపోవడం వల్ల సరిగా వినిపించదు. బ్లూ ఇయర్‌కి తప్పనిసరిగా వైద్యం అవసరమని చెప్పలేం. కొంతకాలం ఎదురుచూసి వైద్యం చేయించుకోవచ్చు. ఈఎన్‌టీ వైద్యులు పరీక్షలు చేసి.. వినికిడి లోపం ఎంత ఉంది? ఇబ్బంది ఎంత తీవ్రంగా ఉందో గుర్తించి అవసరాన్ని బట్టి చిన్న ట్యూబ్‌ల వంటి గ్రామెట్స్‌ని కర్ణభేరి పొరలో పెడతారు. దీంతో వినికిడి సమస్య మెల్లమెల్లగా తగ్గిపోతుంది. ఆ ట్యూబ్‌లు ఆరు నెలల నుంచి సంవత్సరం లోపు బయట పడిపోతాయి. వినికిడి మెరుగవుతుంది. బ్లూ ఇయర్ సాధారణమైన సమస్యే. పూర్తిగా నయం అవుతుంది. కొన్నిసార్లు మాత్రమే గ్రామెట్స్ అమర్చాల్సి వస్తుంది. ఈఎన్‌టీ డాక్టర్ సలహా ప్రకారం వైద్యం చేయించండి. ఇది పెద్ద ఆపరేషన్ కాదు. కంగారు పడే సమస్య కాదు.

# పోషకాహారంతోనే ఆరోగ్యం..



పోషకాహారం అంటే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్థాల కలయిక. ఇది జీవనానికి అవసరమైన శక్తి, పెరుగుదల ఆరోగ్యానికి మద్దతును అందిస్తుంది. పోషకాహారం ద్వారా మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. ముఖ్యంగా పిల్లల పెరుగుదలకు పోషకాహారం చాలా అవసరం. పోషకాహారం లోపం ఉంటే వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనియేయటానికి పోషకాలు అవసరం. మాంసకృత్తులు, పిండిపదార్థాలు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు వంటివి ఆరోగ్యానికి బాగా దోహదపడతాయి.

రోజు మొత్తంలో ఎంత బిజీగా ఉన్నా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కోసం ఎంతోకొంత సమయాన్ని కేటాయించాల్సిందే. ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతి ఉండాలి. ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలి. ఏదీ అతిగా చేయకూడదు. తినకూడదు. తాగకూడదు. మనలో చాలామంది ఆకలి వేసినప్పుడు కడుపు నింపుకోవటానికి ఏది అందుబాటులో ఉంటే అది తినేస్తుంటాం. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల ఆహారాలను ప్రతిరోజూ తీసుకోవాలి. అలా చేస్తే ఆరోగ్యంగా ఉంటాం. ఆరోగ్యంగా ఉంటేనే మంచి నిద్ర పడుతుంది. అవసరమైన నిద్ర, సరైన ఆహారం ఇవే ఎక్కువ కాలం జీవించేలా చేస్తాయి. పోషకాహారం ఎందులో ఉందో తెలుసుకోవటం ఉత్తమం. కొన్ని రకాల ఆహారాల్లో ఎక్కువ పోషకాలుంటాయి. మరికొన్నింటిలో తక్కువగా ఉంటాయి. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనిచేయటానికి పోషకాలు అవసరం. పోషకాహారంలో ఉండే ముఖ్యమైన పోషకాలు అనేక రూపాల్లో దొరుకుతాయి.

అవసరానికి మించి తినొద్దు: శరీరానికి శక్తి నిచ్చే ఆహారాన్ని తీసుకోవటం మేలు. మోతాదుకు మించి తీసుకోకూడదు. అంటే సరిపడా కేలరీలు ఉన్న ఆహారాన్నే తీసుకోవాలి. ఎన్ని కేలరీలు అవసరమనేది తెలుసుకుని తీసుకోవటం మంచిది. ఎందుకంటే బరువు తక్కువగా ఉన్న వారు ఎక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న వారు తక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుత జీవన విధానంలో సాధారణ బరువు ఉండే వారికి ప్రతిరోజు 1600 నుంచి 1800 కేలరీలు ఉండే ఆహారం అవసరం అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అనునిత్యం తాజా పండ్లతోపాటు డ్రైఫ్రూట్స్, పెరుగు పదార్థాలను తీసుకుంటే శరీరానికి ఫైబర్, ప్రొటీన్లతోపాటు మంచి కేలరీలు అందుతాయని సూచిస్తున్నారు.

కేలరీలను అవసరాన్ని బట్టే తీసుకోవాలి: శరీరంలో కేలరీల శాతం ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించుకునేలా ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. ఇలాంటి వారు పంచదార, స్వీట్లు, ఫ్రైఫుడ్, కూల్‌డ్రింకులు, కేకులు, ఐస్‌క్రీములు, పిజ్జాలు, బర్గర్లు, ఆల్కాహాల్ వంటివి తీసుకోకూడదు. చిన్న పిల్లలకు పాలిచ్చే తల్లులు, గర్భవతులకు పోషకాలు అధికంగా అవసరం. అందువల్ల వారి ఆహారంలో ఎక్కువ కేలరీలు ఉండేలా చూడాలి. వారు పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి. మధుమేహం ఉన్న వారికి సరిపడా కేలరీలు ఉన్న ఆహారమే ఇవ్వాలి. టీబీ ఉన్న వారు అత్యధిక కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎవ్వరికి వారు తాము చేసే పనిని బట్టి కూడా కేలరీల అవసరం మారుతూ ఉంటుంది. ఎక్కువగా పనిచేసే వారు ప్రతిరోజూ 2200 కేలరీల ఆహారాన్ని తీసుకోవచ్చు.


పిండిపదార్థాలు మేలు: ప్రతి ఒక్కరూ తమ శరీరానికి సరిపడా శక్తి కావాలంటే తినే భోజనంలో పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలి. అతిగా వద్దు. ఏదైనా సరిపడా తీసుకోవటం ఉత్తమం. రోజూ తినే అన్నం, చపాతీలను ఏదో ఒక పప్పుతో కలిపి తీసుకుంటే మంచిది. పిండి పదార్థాలకు ప్రొటీన్‌ను జతచేసినట్లే అవుతుంది.

మాంసాహారమూ మంచిదే: శరీరానికి కావాల్సిన కేలరీలు మాంసాహారంలో అధిక మొత్తంలో ఉంటాయి. వీటిలో ఎక్కువగా ఉండే కొవ్వులు శరీరంలోకి చేరతాయి. ఇలా కొవ్వు శరీరంలోకి పేరుకుపోవటం అంత మంచిదికాదు. అందువల్ల వారానికి ఒకసారో, రెండుసార్లో తినాలి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, ఎ,డి, ఇ విటమిన్లు, కొవ్వులు ఉండే కోడిగుడ్లను ఆహారంలో భాగంగా చేసుకోవటం మేలు. బ్రెడ్ కూడా అదనపు బలం కోసం తోడ్పడుతుంది. ప్రతి బ్రెడ్ స్లైస్‌లో 69 కేలరీలు ఉంటాయి.

డ్రైఫ్రూట్స్ మంచిదే!: ప్రతిరోజూ సాయంత్రం పూట ఏదో ఒక పండును తినటం ఎంతైనా మంచిదే. ఆకలి తీరకపోతే చిప్స్, బిస్కెట్లు, కేకులు, మిర్చీ బజ్జీలు, ఉప్పు కలిపిన పదార్థాలు కొందరు తింటుంటారు. అయితే ఇలాంటి వాటికి బదులుగా బాదంపప్పు, పిస్తాపప్పు, జీడిపప్పు, వాల్‌నట్స్ లాంటివి తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇవే కాకుండా పెరుగుతో చేసిన పదార్థాలు, మజ్జిగ లాంటివి తీసుకుంటే శరీరానికి ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభించి అదనపు శక్తిని ఇస్తాయి. యాపిల్ పండుతోపాటు మరికొన్ని వాల్‌నట్స్ వంటివి తీసుకుంటే ఆకలితోపాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

సీజనల్ ఫ్రూట్స్‌తో బలం: ఆయా సీజన్లలో వచ్చే తాజాపండ్లు తినడం ఎంతో మేలు. ప్రస్తుతం మామిడి, నేరేడు, పనస వంటి పండ్లు విరివిగా లభిస్తున్నాయి. ప్రతి ఒక్కరూ ఉదయమో, సాయంత్రమో ఏదో ఒక సమయంలో రోజులో ఒకటో రెండో పండ్లు తీసుకోవటం ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుంది. అవి శరీరానికి శక్తిని అందిస్తాయి. మార్కెట్లో అనేక రకాల పండ్లు అందుబాటులో ఉంటున్నాయి. పండ్లలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. వీటితోపాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు దండిగా లభిస్తాయి. మామిడి, బొప్పాయి, అరటి వంటి లేత పసుపు రంగు ఉండే పండ్లలో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బత్తాయి,నారింజ వంటి పండ్లతో మంచి ఆరోగ్యం మెరుగుదల అవుతుంది. ఇవి తీసుకుంటే జలుబు చేస్తుందనేది అపోహ మాత్రమే. అది నిజం కాదని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. మొలకెత్తే గింజల్లోనూ పోషకాలు: తాజా పండ్లతోపాటుగా మొలకెత్తిన గిరజలు తిన్నా శరీరానికి అదనపు శక్తి చేకూరుతుంది. శాకాహారం తినేవారిలో బీ12 లోపం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు ఉసిరి, క్యారెట్, ఖర్జూరం వంటి డ్రైఫ్రూట్స్‌ను తీసుకుంటే రకరకాల పోషకాలు శరీరానికి లభిస్తాయి.


# ఆ రెండింటి మిశ్రమంతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్‌పెట్టొచ్చు..!



ఈ ఉరుకులు, పరుగుల జీవితాల్లో వండుకుని తినడానికి కూడా సమయం ఉండటంలేదు. సంపాదన రేసులో పడి ఆరోగ్యంపై శ్రద్ధ తగ్గిస్తున్నారు. దాంతో చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. అయితే ఇప్పుడిప్పుడేజనాల్లోఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది. చాలామంది ఆయుర్వేద విధానాలను, వంటింటి చిట్కాల ను పాటిస్తున్నారు. వంటింట్లో లభించే పసుపు, తేనెతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడంవల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

పసుపు, తేనె మిశ్రమం జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో బాగా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. ఈ మిశ్రమం సహజసిద్ధమైన లాక్సేటివ్ ఏజెంట్‌గా పనిచేస్తుందట. ఇది సుఖ విరోచనానికి దోహదపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలైన కడుపుబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. పసుపు, తేనెలో విటమిన్ ఏ ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. కణాలను రక్షిస్తాయి. పసుపు, తేనె కలిపి తీసుకోవడంవల్ల ఇన్‌ఫెక్షన్‌లు సైతం తగ్గుతాయి. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కల్పించడంలో పసుపు, తేనె మిశ్రమం తోడ్పడుతుంది. ఒక గ్లాస్ నీళ్లలో తగినంత పసుపు, తేనె కలిపి రోజూ ఉదయాన్నే తాగాలి. ఈ మిశ్రమం చర్మాన్ని లోపల నుంచి శుభ్రపరిచి ప్రకాశవంతంగా చేస్తుంది. లోపల నుంచి జరిగే డీటాక్సిఫికేషన్ వల్ల ముడతలు, మొటిమలు లాంటి సమస్యలు తగ్గిపోతాయి. ఈ మిశ్రమంలో జీవక్రియ వేగాన్ని పెంచే గుణం ఉంది. ఆకలిని నియంత్రణలో ఉంచి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. పసుపు, తేనె వేర్వేరుగా ఒకదానికొకటి అద్భుతమైన ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. అలాంటి వాటిని కలిపి తీసుకున్నప్పుడు అది శరీరానికి రెండు రెట్లు లాభం చేస్తుంది. ప్రతి రోజు ఉదయం దీన్ని తీసుకునే అలవాటు చేసుకుంటే కేవలం 15 రోజుల్లోనే మీ శరీరంలో తేడాలను గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## ఆ రెండింటి మిశ్రమంతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్‌పెట్టొచ్చు..!



ఈ ఉరుకులు, పరుగుల జీవితాల్లో వండుకుని తినడానికి కూడా సమయం ఉండటం లేదు. సంపాదన రేసులో పడి ఆరోగ్యంపై శ్రద్ధ తగ్గిస్తున్నారు. దాంతో చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. అయితే ఇప్పుడిప్పుడే జనాల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది. చాలామంది ఆయుర్వేద విధానాలను, వంటింటి చిట్కాలను పాటిస్తున్నారు. వంటింట్లో లభించే పసుపు , తేనె తో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడంవల్ల ఎన్నో రకాలఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. పసుపు, తేనె మిశ్రమం జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో బాగా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. ఈ మిశ్రమం సహజసిద్ధమైన లాక్సేటివ్ ఏజెంట్‌గా పనిచేస్తుందట. ఇది సుఖ విరోచనానికి దోహదపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలైన కడుపుబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. పసుపు, తేనెలో విటమిన్ ఏ ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. కణాలను రక్షిస్తాయి. పసుపు, తేనె కలిపి తీసుకోవడంవల్ల ఇన్‌ఫెక్షన్‌లు సైతం తగ్గుతాయి. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కల్పించడంలో పసుపు, తేనె మిశ్రమం తోడ్పడుతుంది. ఒక గ్లాస్ నీళ్లలో తగినంత పసుపు, తేనె కలిపి రోజూ ఉదయాన్నే తాగాలి. ఈ మిశ్రమం చర్మాన్ని లోపల నుంచి శుభ్రపరిచి ప్రకాశవంతంగా చేస్తుంది. లోపల నుంచి జరిగే డీటాక్సిఫికేషన్ వల్ల ముడతలు, మొటిమలు లాంటి సమస్యలు తగ్గిపోతాయి. ఈ మిశ్రమంలో జీవక్రియ వేగాన్ని పెంచే గుణం ఉంది. ఆకలిని నియంత్రణలో ఉంచి, బరువు తగ్గడంలో సహాయపడు తుంది. పసుపు, తేనె వేర్వేరుగా ఒకదానికొకటి అద్భుతమైన ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. అలాంటి వాటిని కలిపి తీసుకున్నప్పుడు అది శరీరానికి రెండు రెట్లు లాభం చేస్తుంది. ప్రతి రోజు ఉదయం దీన్ని తీసుకునే అలవాటు చేసుకుంటే కేవలం 15 రోజుల్లోనే మీ శరీరంలో తేడాలను గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# పొట్టకు భారం



అనారోగ్యకరమని తెలిసినా జంక్‌ఫుడ్ అంటే చాలామందికి నోరూరుతూనే ఉంటుంది. నాలుక కట్టేసుకోవడం కష్టమైపోతుంది. అయితే జంక్‌ఫుడ్ పరిమితికి మించి తీసుకుంటే అరగడానికి చాలా సమయం పడుతుంది. పొట్టలో ఇబ్బందులు వస్తాయి. కాబట్టి, ఆరోగ్యకరమైన చిరుతిండ్లే ఎంచుకోవాలి. ఒకవేళ జంక్‌ఫుడ్ తినకుండా ఉండటం కష్టంగా ఉంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. బర్గర్లు, పిజ్జాలు, చిప్స్, కుకీలు, ఐస్‌క్రీమ్‌లు, ఫ్రైడ్ చికెన్, హాట్ డాగ్స్, సాసేజ్ లాంటి ప్రాసెస్డ్ మాంసాహారాలు, సమోసాలు లాంటి నూనెలో బాగా వేయించినవి జంక్‌ఫుడ్ కిందికి వస్తాయి. వీటిలో ప్రొటీన్లు, కొవ్వులు, స్టార్చ్, చక్కెరలు, కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి అరగడానికి 3 నుంచి 6 గంటలు పడుతుంది. జంక్‌ఫుడ్స్ జీర్ణం కావడానికి మరిన్ని జీర్ణక్రియ ఎంజైములు అవసరమవుతాయి. పైగా ఈ జంక్‌ఫుడ్స్‌లో కృత్రిమ రంగులు లాంటివి కలుపుతారు. ప్రిజర్వేటివ్స్, రుచి పెంపుచేసే పదార్థాలను జోడిస్తారు. ఇవి జీర్ణక్రియను మందకొడిగా చేస్తాయి. జీర్ణ వ్యవస్థ మీద అదనపు భారాన్ని మోపుతాయి. మితిమీరి తిన్నారంటే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కడుపులో అసౌకర్యం, ఉబ్బరం, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ఇరిటబుల్ బోవెల్ డిసీజ్, యాసిడ్ రిఫ్లెక్స్ లాంటి పొట్ట సమస్యలు ఉన్నవాళ్లకు జంక్‌ఫుడ్ అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. కడుపులో ఇబ్బందిగా కూడా ఉంటుంది.

# నీరు వృథా చేస్తే రూ.5 వేల జరిమానా

## - జలమండలి నాగారం మేనేజర్ సాయి కిరణ్ గౌడ్



**నాగారం, డిసెంబర్ 23, (తెలంగాణ దిశ) :** జలవనరుల కొరత నేపథ్యంలోనీటిని చాలా పొదుపు వాడుకోవాలని జలమండలి నాగారం మేనేజర్ సాయి కిరణ్ గౌడ్ సూచించారు. ఈ విషయమై అనేకసార్లు ప్రజలకు విజ్ఞప్తులు చేస్తున్న పెద్దగా మార్పు కనిపించడం లేదన్నారు. చాలా కాలనీలు, అపార్ట్ మెంట్లు, బస్తీల్లో రోడ్లపై నీరు చిన్న పాటి కాలువలా వృథాగా పారుతున్నాయని అన్నారు. మరికొందరు తమ ఇంటి బోర్ మీట నొక్కి పైపు పట్టుకొని కారు, ఫ్లోర్ కడుగుతూ యథేచ్ఛగా నీళ్లను వృథా చేస్తున్నారని తెలిపారు. కొన్నిచోట్ల నీళ్ల పైపు చేతపట్టుకుని వాకిళ్లను అడుగుతున్నారని తెలిపారు. ఈ విధంగా నీళ్లను వృథా చేస్తూ పోతే హైదరాబాద్ మరో బెంగళూరు కావడానికి మరెంతో సమయం పట్టదని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకున్న జలమండలి, జీహెచ్ఎంసీ కఠినమైన చర్యలకు ఉపక్రమించినట్లు ఆయన తెలిపారు. తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఈ దిశగా ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ఆయన తెలిపారు. ఇప్పటికే నీటిని వృథా చేయవద్దని కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రచారం చేస్తున్నారు. ఎవరైతే నీళ్లను వృథా చేస్తున్నారో..
ఆ ఇంటికి రూ. 5 వేలు జరిమానా విధిస్తామని తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది రోజూ ఉదయం పూట క్షేత్ర స్థాయి పరిశీలనకు వస్తారని తెలిపారు.
కాలనీలు, బస్తీలు, అపార్ట్ మెంట్లు వద్ద నీరు వృథాగా పోతున్నట్లు కనిపిస్తే మీకు తెలియకుండానే ఫోటోలు వీడియోలు తీసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# జాతీయ ప్రఖ్యాత షూటర్‌గా కిషోర్ కు గుర్తింపు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 23, (తెలంగాణ దిశ) :** జాతీయ ప్రఖ్యాత షూటర్ గా కిషోర్ కు గుర్తింపు లభించింది. డిసెంబర్ 11 నుంచి జనవరి 4 వరకు న్యూ ఢిల్లీలోని ప్రతిష్టాత్మక డాక్టర్ కరీ? సింగ్ షూటింగ్ రేంజ్‌లో 68వ జాతీయ పిస్తోల్ పోటీల 2025 జరుగుతున్నాయి. యువత వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత జాతీయ రైఫుల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మద్దతు అందించింది. దేశ వ్యాప్తంగా టాప్ షూటర్లు పాల్గొని, అసాధారణ ప్రతిభ, ఉన్నత క్రీడాంగణ నీతిని ప్రదర్శించారు. మంగళవారం జరిగిన 10-మీటర్ల పిస్తోల్ ఈవెంట్‌లో కిషోర్ అదుతే ప్రదర్శన ఇచ్చి, 545/600 స్కోర్ సాధించాడు. తెలంగాణా హెడ్ కోచ్ వరనాసి సందీప్ కుమార్ శిక్షణలో అదుతేమైన నైపుణ్యం, క్రమశిక్షణ, అంకిత భావాన్ని ప్రదర్శించాడు. తన స్థిరమైన ప్రదర్శన ద్వారా కిషోర్ జాతీయ ప్రఖ్యాత షూటర్ గా ఎదిగాడని, అధికారులు, తోటి అథ్లెట్లు, షూటింగ్ క్రీడా ప్రియుల నుండి గుర్తింపు పొందాడు. ఈ సాధన కిషోర్ షూటింగ్ కెరీర్‌లో ముఖ్య మైలురాయిని పలువురు వ్యాఖ్యానించారు. భారతీయ షూటింగ్ క్రీడలకు గర్వకారణమని, భవిష్యత్తులో మరింత గొప్ప విజయాల సూచిక అని అభిప్రాయపడ్డారు.


# నిరుపేద కుటుంబానికి నెమలి అనిల్ కుమార్ భరోసా





**మల్లాపూర్, డిసెంబర్ 23, (తెలంగాణ దిశ) :** గత రెండు రోజుల క్రితం మీర్ పేట్, హెచ్ బి కాలనీ డివిజన్ కు చెందిన జి. బాపూజీ అలియాస్ వేణు(20) అతి చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందాడు.. చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయి కుటుంబానికి బాసటగా నిలిచినా వేణు మృతితో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ బాపూజీ కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. బాపూజీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# మారనున్న పులికాట్ సరస్సు



తిరుపతి, : తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సును ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చే సైబీరియన్ ఫ్లెమింగో పక్షులకు.. ఇది శాశ్వత నివాసంగా మారడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల పాటు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌కు.. లక్షలాది మంది పక్షి ప్రేమికులు హాజరుకానున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సు దశ మారనుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ సరస్సు ఉప్పునీటికే కాకుండా.. వేల కిలో మీటర్ల దూరం ప్రయాణించి వచ్చే సైబీరియన్ పక్షులకు చాలా ఫేమస్. ఏటా శీతకాలంలో పులికాట్ సరస్సుకు విదేశీ అతిథులు ఫ్లెమింగో పక్షులు రాకమొదలైంది. ఈ నేపథ్యంలో ఇక్కడ మూడు రోజుల పాటు ఫ్లెమింగో ఫెస్టివల్ జరగనుంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఫెస్టివల్‌కు.. లక్షలాది మంది పక్షి ప్రేమికులు హాజరుకానున్నారు. అయితే ఈ ఫ్లెమింగో పక్షులు కేవలం శీతకాలంలోనే కాదు.. ఇకపై ఏడాదంతా పక్షి ప్రేమికులకు కనువిందు చేయనున్నాయి. ఈ మేరకు పులికాట్ సరస్సును వాటికి శాశ్వత నివాసంగా మల్చడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పిస్తామన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పులికాట్ సరస్సుకు శీతకాలం అతిథుల రాక మొదలైందని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న ఫ్లెమింగోలు మనందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయని పవన్ కళ్యాణ్ అన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు పులికాట్ పరిసరాల్లో ఈ ఫ్లెమింగో పక్షులు ఉంటాయని.. అందుకే ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట వేడుక చేసుకుంటామన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి 7-8 లక్షల మంది పక్షి ప్రేమికులు రానున్నట్లు తెలిపారు. ఇది ఫ్లెమింగోలతో ప్రజలకు ఉన్న అనుబంధానికి నిదర్శనమని పవన్ పేర్కొన్నారు. అందరూ ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఈ ఫ్లెమింగోలు.. జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు.. మన ఆతిథ్యం నచ్చిందో ఏమో, ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయి. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా.. ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నాం. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా.. ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫోటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం" అని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఇటీవల మొంథా తుఫాన్ ఎంత విధ్వంసం సృష్టించిందో తెలిసిందే. అయితే ఈ తుఫాన్ ప్రారంభానికి ముందే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

### యూపిలో పట్టాలు దాటుతుండగా ఘోరం

## రైలు ఢీకొని నలుగురు యాత్రికుల దుర్మరణం

లక్నో ఉత్తరప్రదేశ్‌లో రైలు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. మిర్జాపుర్‌లో రైల్వే పట్టాలు దాటుతున్న యాత్రికులను ఓ రైలు ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందినట్లు తెలుస్తోంది. కార్తిక పౌర్ణమి నేపథ్యంలో యాత్రికులు గంగానదిలో పవిత్ర స్నానాలు ఆచరించడానికి చోపాన్ ప్రాంతం నుంచి వారణాసికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. యాత్రికులు చోపాన్-ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో చునార్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అనంతరం వారు ప్లాట్‌ఫాం వైపు దిగకుండా మరోవైపు ఉన్న పట్టాలపై దిగారు. అక్కడి నుంచి ఎదురుగా ఉన్న ప్లాట్‌ఫాం పైకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ట్రాక్ పైకి వచ్చిన హౌరా-కల్కా నేతాజీ ఎక్స్‌ప్రెస్ వారిని ఢీకొట్టింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు.

# వైసీపీకి దూరంగా మేకపాటి



**నెల్లూరు,తెలంగాణ దిశ :** జగన్మోహన్ రెడ్డికి మరో సీనియర్ షాక్ ఇవ్వబోతున్నారా? పార్టీకి గుడ్ బై చెబుతారా? పార్టీలో పరిస్థితులపై మనస్థాపంతో ఉన్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నెల్లూరు జిల్లా వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చింది. 2024 ఎన్నికల కు ముందు చాలామంది సీనియర్లు పార్టీని వీడారు. ఎన్నికల అనంతరం అదే జిల్లాకు చెందిన వైసిపి కీలక నేత విజయసాయిరెడ్డి సైతం గుడ్ బై చెప్పారు. అప్పటినుంచి నెల్లూరులో పరిస్థితి మరింత తీసికట్టు గా మారింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని అనుభవించిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ జాడలేకుండా పోయింది. కాకాని గోవర్ధన్ రెడ్డి ఉన్న పరిస్థితుల్లో ఏమంత ఆశాజనకం కనిపించడం లేదు. ఇటువంటి తరుణంలో సీనియర్ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి ఈరోజు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైయస్సార్ కుటుంబానికి అత్యంత విధేయుడు మేకపాటి రాజమోహన్ రెడ్డి . అటు తర్వాత జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచారు కూడా. ఎంపీగా కూడా ఆయనకు అవకాశం దక్కింది. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డికి సన్నిహితంగా మెలిగారు.. ఎంతో 2019లో గెలిచిన మేకపాటి గౌతం రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. ఐటీతో పాటు పరిశ్రమల శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. గౌతమ్ రెడ్డి ఆ శాఖలో తనదైన మార్క్ చూపించారు. కానీ అకాల మరణంతో మేకపాటి కుటుంబంలో విషాదం అలముకుంది. మేకపాటి రెండో కుమారుడు ఎమ్మెల్యేగా ఉప ఎన్నికల్లో గెలిచారు. కానీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. మొన్నటి ఎన్నికల్లో రెండు చోట్ల మేకపాటి కుటుంబానికి అవకాశం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే రెండింత ఆ కుటుంబ సభ్యులకు అపజయం ఎదురయింది. అయితే గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలతో మేకపాటి రాజమోహన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకానొక సమయంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరతారని కూడా టాక్ నడిచింది. కానీ ఇన్నాళ్లకు ఆయన నోటి నుంచి అసంతృప్తి మాటలు రావడం హాట్ టాపిక్ అవుతోంది. తాజాగా మీడియా ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు రాజమోహన్ రెడ్డి. జగన్ చుట్టూ భజన పరులు ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారే ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదనతో అన్నారు. జగన్ చుట్టూ కోటరీ ఉందన్నట్టు మాట్లాడారు. జగన్ సైతం భజన పరులకే నమ్ముతున్నారని అభిప్రాయంతో మాట్లాడారు. అయితే ఇదివరకే జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, పార్టీలో నెంబర్ 2 గా ఎదిగిన విజయసాయి రెడ్డి సైతం ఇదే తరహా ఆరోపణలు చేశారు. ఇప్పుడు ఆయన మాదిరిగానే రాజమోహన్ రెడ్డి అలానే మాట్లాడుతుండడంతో చర్చకు దారితీస్తోంది. అయితే ఇప్పుడు భజనపరులు అన్న పదం మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ను ఉద్దేశించి చేసినదా అన్న అనుమానం కలుగుతోంది. నిన్ననే అనిల్ కుమార్ యాదవ్ మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేశారు

# పెరిగిన గుడ్డు ధర

### రైతుకు దక్కుతున్నది రూ.5.80 మాత్రమే
### తగ్గిన ఉత్పత్తితో పెరిగిన డిమాండ్


**రాజమహేంద్రవరం,తెలంగాణ దిశ :** గుడ్డు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ మాసంలో అత్యధిక మంది శాకాహారమే తీసుకుంటారు. అయినా, కోడిగుడ్డుకు రిటైల్ మార్కెట్లో రూ.7 ధర పలుకుతోంది. అయితే, రైతులకు మాత్రం రూ.5.80 మాత్రమే దక్కుతోతంది. గత ఏడాది కంటే 30 పైసలు పెరిగినా గిట్టుబాటు కావడం లేదని రైతులు చెప్తున్నారు. కోళ్ల మేత ఖర్చులు పెరగడమే ఇందుకు కారణమని అంటున్నారు. చలి తీవ్రత పెరిగే కొద్దీ గుడ్డు ధర పెరిగే అవకాశం ఉందని పౌల్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటి వరకు వివిధ రకాల వైరస్‌లతో సతమతమైన కోళ్ల పరిశ్రమకు సంక్రాంతి వరకు మంచి రోజులు ఉంటాయని కోళ్ల రైతులు ఆశిస్తున్నారు. స్థానికంగా వినియోగం తగ్గినా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుండడంతో డిమాండ్ నెలకొంది. ఉత్తరాది రాష్ట్రంలో చలి కాలంలో కోడిగుడ్డు అధికంగా తింటారు. దీంతో, ఇక్కడి నుంచి
70 శాతం గుడ్డు ఎగుమతులు జరుగుతున్నాయి. పెరవలి మండలం నుంచే రోజుకు 100 నుంచి 150 లారీల గుడ్లు ఎగుమతి అవుతున్నాయి. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో పౌల్ట్రీ పరిశ్రమ నష్టాల్లో ఉండడంతో రైతులు కొత్త బ్యాచ్‌లు వేయలేదు. దీంతో, ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయం తర్వాత పెద్ద పరిశ్రమగా పౌల్ట్రీ ఉంది.
సుమారు 300 పౌల్ట్రీ ఫారాలు ఉండగా, గతంలో 1.10 కోట్ల గుడ్డు ఉత్పత్తి జరిగేది. ప్రస్తుతం కొన్ని ఫారాలు మూతపడడంతో ఉత్పత్తి 70 లక్షలకు పరిమితమైంది. స్థానిక మార్కెట్లో 30 శాతం వినియోగిస్తుండగా, 70 శాతం గుడ్లు ఒడిశా, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి.
రైతుకు అంతంత మాత్రమే: కోళ్లకు వినియోగించే మేత, దాణా ఖర్చులు ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగాయి. మొక్కజొన్న, సోయా దాణాను అధికంగా వాడుతుంటారు. మొక్కజొన్న దాణా టన్నుకు ఏడాదిలో రూ.18 వేల నుంచి రూ.25 వేలు, సోయా
రూ.50 వేల నుంచి రూ.80 వేలకు పెరిగింది. గుడ్డు ధర కనీసం రూ.6 లభిస్తే నష్టాల నుంచి కొంతమేర కోలుకోగలమని రైతులు చెబుతున్నారు. గుడ్లు పెట్టే కోళ్లను ఆరు నెలల పెంపకం అనంతరం మరో ఆరు నెలలు గుడ్ల ఉత్పత్తి జరుగుతుంది. ఏడాది అనంతరం కొత్త బ్యాచ్‌లు వేయడం పరిపాటి. ఈ ఏడాది జనవరిలో కొత్త బ్యాచ్‌లు వేయకపోవడం, గత ఏడాది వేసిన బ్యాచ్‌లను మేలో కోతకు తరలించడంతో గుడ్లు పెట్టే కోళ్ల కొరత నెలకొంది.

# కర్నూలుకు క్లీన్ ఎనర్జీ ప్రాజెక్ట్...




**కర్నూలు,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానుంది. క్లీన్ ఎనర్జీ (శుద్ధ ఇంధనం) రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించా లని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ రంగంలో ఏపీని హబ్‌గా మార్చాలని ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కీలక అడుగు పడింది. కర్నూలు జిల్లాలో బ్రూక్ ఫీల్డ్ చేపట్టనున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఖీఇఅ) రూ.7,500 కోట్ల నిధులను మంజూరు చేసింది. రూ.9,9010 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. 640 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల సౌర శక్తి.. మొత్తంగా 1040 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆర్ఈసీ 7500 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ఒక ప్రైవేట్ రంగ ప్రాజెక్టుకు ఆర్ఈసీ ఈ స్థాయిలో నిధులు ఇవ్వడం ఇదే తొలిసారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాజెక్టును బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ సంయుక్తంగా ప్రారంభించిన ఎవ్రెన్ సంస్థ చేపట్టనుంది. మరోవైపు ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల లండన్‌లో పర్యటించారు. ఆగస్టు నెలలో లండన్‌లో బ్రూక్‌ఫీల్డ్ గ్లోబల్ ప్రెసిడెంట్ కానర్ టెస్కీతోనారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. మరోవైపు బ్రూక్‌ఫీల్డ్ సంస్థ ప్రపంచంలోని అతిపెద్ద ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్లలో ఒకటి. బ్రూక్ ఫీల్డ్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 46 ఉచి ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ, 200 ఉచి పైప్‌లైన్ సామర్థ్యం కలిగి ఉంది. మరోవైపు కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో రిలయన్స్ వంటి సంస్థలు కూడా పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓర్వకల్లు స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అనేక ప్రాజెక్టులను ప్రతిపాదిస్తోంది. అలాగే కేంద్రం నుంచి కూడా సహకారం అందుతోంది. మరోవైపు క్లీన్ ఎనర్జీ రంగంలో వచ్చే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 7.5 లక్షల మందికి ఉపాధి కల్పించాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఇంధన పాలసీని ఏపీ ప్రభుత్వం ఖరారు చేసింది. 2025-2030 సంవత్సరాల మధ్య ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు ఈ పాలసీ వర్తించనుంది

# మరికొంత తగ్గిన బంగారం వెండి



హైదరాబాద్, : డాలర్ బలపడుతున్న నేపథ్యంలో బంగారం ధరలు దిగొస్తున్నాయి. ఫెడ్ రేట్‌లో కోతపై కూడా ఆశలు సన్నగిల్లుతుండటంతో బంగారం రేటు నానాటికీ పడిపోతోంది. అంతర్జాతీయ ట్రెండ్స్‌ను ప్రతిఫలిస్తూ భారత్‌లో కూడా పసిడి ధరలు దిద్దుబాటుకు లోనవుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం బుధవారం ఉదయం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ. 1,22,540గా ఉంది. నిన్నటితో పోలిస్తే సుమారు రూ.800 మేర ధరలో కోత పడింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,12,450 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల్లో కూడా భారీగా కోత పడింది. కిలో వెండి ధర రూ.3200 మేర తగ్గి రూ.1,50,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 3,969 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక డాలర్ సూచీ 0.12 శాతం మేర పెరిగి 99.99కు చేరుకుంది. గత మూడు నెలల్లో ఇదే గరిష్ఠం. దీంతో, పసిడి, వెండి ధరలు దిగొస్తున్నాయి. ఈ వారమంతా బంగారం ధరల్లో దిద్దుబాట్లు తప్పవనేది మార్కెట్ వర్గాల అంచనా.

# అమెరికాలో మాంద్యం ముప్పు!



న్యూయార్క్: అమెరికాలో మాంద్యం ముప్పు పెరుగుతోంది, కాబట్టి అక్కడి కేంద్ర బ్యాంకు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. అంటే ఇప్పుడు అమెరికాలో రుణాలు తీసుకోవడం మునుపటి కంటే కొంచెం చౌకగా ఉంటుంది. ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని ఫెడరల్ రిజర్వ్ సూచించింది. వాస్తవానికి, అమెరికాలో జాబ్ మార్కెట్ గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయి. కొత్త ఉద్యోగాల కల్పన వేగం నెమ్మదించింది. నిరుద్యోగం పెరిగుతోంది. కాబట్టి, వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా ప్రభుత్వం పెట్టుబడులు, వినియోగాన్ని ప్రోత్సహించాలనుకుంటోంది. రుణాలు, హోమ్ లోన్ల ఇఓఎ తగ్గుతుంది. దీనివల్ల ప్రజల ఖర్చు చేసే సామర్థ్యం పెరుగుతుంది. విదేశీ పెట్టుబడిదారులు మళ్ళీ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల వైపు మొగ్గు చూపవచ్చు, దీనివల్ల స్టాక్ మార్కెట్లో వృద్ధి ఉండవచ్చు. బంగారం-చమురు వంటి వస్తువుల ధరలలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు. ఉద్యోగ సృష్టి మందగించడం, పని గంటలు తగ్గడం, నల్లజాతి కార్మికుల్లో నిరుద్యోగం పెరగడంపై పెరుగుతున్న ఆందోళనల వేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాయిటర్స్ పేర్కొంది. ఈ హెచ్చరిక సంకేతాలతో నిర్ణయం తీసుకున్నట్టు ఫెడరల్ రిజర్వ్ చైర్ జెరోమ్ పావెల్ అన్నారు.

"ప్రమాదరహిత మార్గాలు లేవు. ఏమి చేయాలో చాలా స్పష్టంగా లేదు" అని పావెల్ వ్యాఖ్యానించారు, ఫెడ్ గరిష్ట ఉపాధి లక్ష్యంతో ద్రవ్యోల్బణ నియంత్రణను సమతుల్యం చేయాలి అని పేర్కొన్నారు. నిరుద్యోగ రేటును స్థిరంగా ఉంచడానికి అవసరమైన స్థాయి కంటే నియామక వేగం పడిపోయిందని పావెల్ అంగీకరించారు. పరిమిత నియామకాలు, తొలగింపులలో స్వల్ప పెరుగుదలతో కలిపి, నిరుద్యోగం త్వరగా మరింత పెరుగుతుందని హెచ్చరించారు. "మైనారిటీ నిరుద్యోగం పెరుగుతుండటాన్ని చూస్తున్నారు. మొత్తం మీద తక్కువ జీతాల ఉద్యోగ సృష్టితో పాటు, మార్జిన్‌లో, కార్మిక మార్కెట్ బలహీనపడుతోందని తెలుస్తోంది. ఇకపై అది మృదువుగా ఉండాల్సిన అవసరం లేదు," అని ఆయన అన్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రేటు తగ్గింపు, ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ప్రోత్సహించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేట్లను మరింత తగ్గించడానికి మార్గం సుగమం చేస్తుందని విశ్లేషకులు తెలిపారు. బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 4 శాతం నుంచి 4.25 శాతం శ్రేణికి తీసుకువచ్చే కోతను ప్రకటిస్తూ, ఈ సంవత్సరం మరో రెండు కోతలు ఉండవచ్చని ఫెడ్ సూచించింది. వడ్డీ రేటు తగ్గింపు, స్వల్పకాలిక మెచ్యూరిటీల కోసం ప్రభుత్వ సెక్యూరిటీల జారీని సమతుల్యం చేయడం ద్వారా కంపెనీలు, సాధారణంగా ఆర్థిక వ్యవస్థకు రుణ ఖర్చులు తగ్గించడం ద్వారా ఆశించిన ప్రభావాన్ని పొందవచ్చని సహ వ్యవస్థాపకుడు విశాల్ గోయెంకా అన్నారు. "ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని రేటు కోతల అంచనాతో బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి మంచి సమయం" అని ఆయన పేర్కొన్నారు. మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్‌లో గ్లోబల్ ఈక్విటీస్ హెడ్ అరిందం మండల్ ప్రకారం, ఈఓఎంఅ చర్య 25 బేసిస్ పాయింట్ల కోతతో అంచనాలకు అనుగుణంగా ఉంది, అవసరమైతే మిగిలిన సంవత్స రంలో మరో 2 కోతలను సూచిస్తుంది.

ఈసంవత్సరం చివరి నాటికి నిరుద్యోగిత రేటు 4.5 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నందున ఉద్యోగాల సంఖ్య కీలకం. సుంకాలకారణంగా ధరలు స్వల్పకాలంలోపెరుగుతాయని మాత్రమే కాకుండా, ద్రవ్యోల్బణం 2శాతం కంటే ఎక్కువగాఉంటుందని వారు అంచనా వేస్తున్నందున ద్రవ్యోల్బణం ఆధారిత వ్యాఖ్యానం ఆసక్తికరంగా ఉంది, ఇది 2027 వరకు ఫెడ్ లక్ష్య ద్రవ్యోల్బణం. ఇది 7సం వత్సరాల వరుస ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగా ఉంటుందని సూచిస్తుంది" అని ఆయన వివరించారు.



## పెద్దలకు ప్రత్యేక ఆహారం!

మనదేశం 'యువ భారత్'గా వెలిగిపోతున్నది. గణాంకాలను పరిశీలిస్తే.. యువతే ఎక్కువ సంఖ్యలో కనిపిస్తున్నది. అదే సమయంలో 60 ఏళ్ళు పైబడిన వారి సంఖ్యా.. ఇక్కడ అధికంగానే ఉన్నది. దాదాపు 14 కోట్ల మంది వృద్ధులకు భారత్ నీడనిస్తున్నది. 2050 నాటికి.. ఆ సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉన్నది. కానీ, పెద్దవాళ్ల ఆరోగ్యం మాత్రం అధిక నిర్లక్ష్యానికి గురవుతున్నది. ఈ క్రమంలో వారి ఆరోగ్యానికి మందులతో కాకుండా.. ఆహారంతోనే భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. వృద్ధాప్యం అంటే అనారోగ్యం కాదు. అదో శారీరక మార్పు మాత్రమే! వయసు పెరిగే కొద్దీ.. కండరాల ద్రవ్యరాశి తగ్గుతుంది. రక్తంలో చక్కెరశాతం పెరుగుతుం ది. ఫలితంగా, ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ఈ క్రమంలో అనేక శారీరక మార్పులు సంభవిస్తాయి. ఈ మార్పులను అర్థం చేసుకుంటూ, అందుకు అనుగుణంగా ఆహారాన్ని అందిస్తే.. వృద్ధుల ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది. వయసు పెరిగేకొద్దీ శరీరానికి పోషకాల అవసరం పెరుగుతుంది. కానీ, జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపులోని ఆమ్లం, ఎంజైమ్‌ల స్థాయులూ తగ్గుతాయి. ఫలితంగా, ప్రొటీన్ శోషణపై ప్రతికూల ప్రభావితం పడుతుంది. ఇలాంటి సమయంలో పెద్దవాళ్లకు గంజి, పులియబెట్టిన ఆహారాలు, తేలికైన సుగంధ ద్రవ్యాలు, అప్పుడే వండిన భోజనం అందించాలి. ఇవన్నీ జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. పోషకాల శోషణను మెరుగుపరుస్తాయి. పెద్దల ఆహారంలో కూరగాయలు ఎక్కువగా ఉండేలా జాగ్రత్త పడాలి. ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను పూర్తిగా పక్కన పెట్టాలి. ఇక ఒక్కపూట కూడా భోజనం మానేయడం మంచిదికాదు. పోషకాహారంతోపాటు అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటే.. మెరుగైన ఆరోగ్యం సొంతమవు తుంది. ఇక వృద్ధాప్యంలో పలకరించే బ్రెయిన్ ఫాగ్ కూడా ఆమడదరం పారిపోతుంది. ఎందుకంటే.. న్యూరోట్రాన్స్‌మిటర్ కార్యకలాపాలు తగ్గడానికీ, శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు లేకపోవడానికీ సంబంధం ఉంటుందని పలు సర్వేలు తేల్చాయి కూడా.

# పాలస్తీనా స్వయం ప్రతిపత్తికి బ్రిటన్ గుర్తింపు

## కెనడా, ఆస్ట్రేలియా కూడా

లండన్ : పాలస్తీనాను స్వయం ప్రతిపత్తి దేశంగా గుర్తిస్తున్నట్లు బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా దేశాలు అధికారికంగా ప్రకటించాయి. బిటన్ నిర్ణయం చరిత్రాత్మకమైనది. అమెరికా, ఇజ్రాయిల్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ.. పాలస్తీనాను బ్రిటన్ అధికారికంగా దేశంగా గుర్తించింది. ఈ మేరకు బ్రిటన్ ప్రధానమంత్రి కెయిర్ స్టార్మర్ ఒక వీడియో సందేశాన్ని ఆదివారం విడుదల చేశారు. పాలస్తీనీయులు, ఇజ్రాయిల్ పౌరుల్లో శాంతిస్థాపన ఆశలను పునరుద్ధరించేందుకు, ద్విదేశ పరిష్కారం కోసం ఈ మేరకు చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. కెనడా, ఆస్ట్రేలియా సైతం ఈ మేరకు ప్రకటన చేశాయి. గాజాలో కాల్పుల విరమణకు, ఐక్యరాజ్య సమితి సాయం అనుమతికి, దీర్ఘకాలిక శాంతికి ఇజ్రాయిల్ అంగీకరించకపోతే.. పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామని జులైలోనే స్టార్మర్ ప్రకటించారు. ఇటీవల బ్రిటన్ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్.. స్టార్మర్ ప్రభుత్వ ప్రణాళికలను వ్యతిరేకించారు. ఈ విషయంలో ప్రధాని స్టార్మర్‌తో విభేదాలు ఉన్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు 140కి పైగా దేశాలు పాలస్తీనాను దేశంగా గుర్తించాయి. త్వరలోనే ఫ్రాన్స్ తదితర దేశాలూ ఈ మేరకు ప్రకటనలు చేసే అవకాశముది.

పాలస్తీనాలో యూదులకు జాతీయ నివాసం ఏర్పాటు చేస్తామని 108 ఏళ్ల క్రిందట చేసిన వివాదస్పద 'బల్ఫోర్ ప్రకటన', అలాగే 77 ఏళ్ల కిందట పాలస్తీనాలో బ్రిటీష్ స్వాధీన భూభాగంలో ఇజ్రాయిల్ ఏర్పాటు అనంతరం ఇప్పుడు బ్రిటన్ చేసిన ప్రకటన చరిత్రాత్మకమైనది. ఇన్నాళ్లూ పాలస్తీనా స్వయం ప్రతిపత్తిని గుర్తించకుండా బ్రిటన్ తొక్కిపెడుతూ వస్తోంది. ఇప్పుడు సుదీర్ఘకాల నిర్ణయాన్ని మార్చుకొని పాలస్తీనాకు గుర్తింపునిస్తూ ప్రకటన చేసింది. మధ్యప్రాచ్యంలో హింసాత్మక వాతావరణం పెరిగిపోతున్న నేపథ్యంలో శాంతియుత వాతావరణానికి దోహదం చేసే చర్యలకు కృషి చేస్తున్నామని బ్రిటన్ ప్రధాని స్టార్మర్ తెలిపారు.

పాలస్తీనా హర్షం: బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా ప్రకటనలపట్ల పాలస్తీనా విదేశాంగ మంత్రిత్వ శాఖ హర్షం వ్యక్తం చేసింది. పశ్చిమ దేశాలు 'సాహసోపేత' నిర్ణయాలు తీసుకున్నాయని, ఇదే బాటలో అమెరికా లాంటి ఇతర దేశాలు కూడా పయనించాలని కోరింది. ఈ ప్రకటన పట్ల ఇజ్రాయిల్ తన అక్కసు వెళ్లగక్కింది. ఇది ఏకపక్ష ప్రకటన అని వాపోయింది. మరోవైపు గాజాలో ఇజ్రాయిల్ తన అమానవీయ దాడులనుకొనసాగించింది. ఈ దాడుల్లో సాయంత్రం నుంచి ఆదివారం వరకు మరో 55 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. మధ్య గాజాలోని బురేయిజ్‌లో జరిగిన ఇజ్రాయిల్ వైమానిక దాడిలో నలుగురు చిన్నారులు, దక్షిణ లెబనాన్‌లోని బింట్ జెబెయిల్‌లో జరిగిన వైమానిక దాడిలో మరో ముగ్గురు చిన్నారులు చనిపోయారు.

**జాతి విధ్వంసాన్ని కూడా గుర్తించాలి : జెరిమి కార్బిన్**

పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తూ బ్రిటన్ ప్రధాని చేసిన ప్రటకనను బ్రిటన్ లేబర్ పార్టీ మాజీ నాయకులు జెరిమి కార్బిన్ స్వాగతించారు. పాలస్తీనా గుర్తింపు కోసం నిర్విరామంగా పనిచేసినవారందరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఇక గాజాలో పాలస్తీని యన్లను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ చేస్తున్న జాతి విధ్వంసాన్ని కూడా గుర్తించాలని ఆయన కోరారు. మానవత్వంపై జరుగుతున్న అమానవీయ దాడులను అడ్డుకోవాలని, ఇజ్రాయిల్‌కు జరుగుతున్న ఆయుధ సరఫరాను అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



ఇజ్రాయిల్ మారణకాండపై ప్రజాగ్రహం: ప్రపంచవ్యాప్తంగా పాలస్తీనియన్లకు సంఘీభావం వెల్లువెత్తుతోంది. ఆగేయ యూరప్‌లోని బోస్నియా-హర్జెగోవినాలో గతనుంచి ప్రజలు వివిధ రూపాల్లో ఇజ్రాయిల్ మారణకాండను ఖండిస్తూ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. రాజధాని నగరమైన సారాజేవోలో పాలస్తీయన్లకు మద్దతుగా అక్కడి ప్రజలు సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు.

ఇజ్రాయిల్ మారణకాండపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మేం కూడా ఇదే విధంగా యుద్ధ భయానక పరిస్థితులను ఎదుర్కొన్నాం. కాబట్టి గాజాప్రజలపట్లమాకు సానుభూతి ఉంది'. అనిగళమెత్తారు. ప్లకార్డులు,బ్యానర్లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఇజ్రా యిల్ యుద్ధాన్ని ఆపాలని, అమాయకుల ప్రాణాలు కాపాడేవిధంగా ప్రపంచదేశాలు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి


**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించినప్పుడు మంచి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. కమాన్ పూర్ మండలంలో గల పెంచికలపేట గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట క్షేత్రాలను సందర్శించడం జరిగింది ఇట్టి సందర్శనలలో వరిలో ఆకునల్లి ఉధృతిని గమనించడం జరిగింది, ఆకు నల్లి ఆశించిన వరి పైరు గమనించినట్లయితే ఆకులపై ముదురు గోధుమ నుండి పసుపు రంగులోకి పౌడర్ చల్లిన విధంగా మచ్చలు ఏర్పడతాయి. దీనిఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఆకులు పండు వారి పత్ర హరితాన్ని కోల్పోయి పైరు పసుపు నుండి ముదురు గోధుమ రంగులోకి మారుతుంది, ఇట్టి ఆకునల్లి ఆశించిన పైరును గమనించిన ట్లయితే ఆకులపై నల్లి పురుగులు చాలా చిన్నవిగా కదులుతూ కనిపిస్తా యి,దీని నివారణకు గాను రైతు సోదరులు ఒబెరాన్ వంటి మందులను 1ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పైరుపై పిచికారి చేయాలి. అదేవిధంగాకాండం కుళ్ళు ఆశించిన లక్షణాలు గమనించడం జరిగింది. దీని నివారణగాను హెక్సా కొనజల్ 2ఎంఎల్ఒక లీటర్ నీటికి కలుపు కొని పిచికారి చేయాలి ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ బి సతీష్ చంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ ఏ ఆర్ ఎస్ కూనారం, డాక్టర్ ఈ రజినీకాంత్ శాస్త్రవేత్త అగ్రనమి, డాక్టర్ ఎంరాజేంద్రప్రసాద్ శాస్త్రవేత్త ప్లాంట్ పెథాలజీ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జిరామకృష్ణ మండల వ్యవసాయ అధికారి కమాన్ పూర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్ర రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు

మంథని,తెలంగాణ దిశ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ సాగి అజిత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు వరదలతో ప్రజలు సతమతమవుతుండగా యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా వారి సమస్యలు సైట్ ట్రాక్ పట్టించడానికి అర్ధరాత్రి చివరికి సిబిఐ కి అప్పచెప్పి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందాలని కుట్ర చేశారని దానికి మైలేజీ రాకపోవడంతో కవితను పావుగా మార్చుకొని కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# ఆలయాల్లో ధ్వజస్తంభం ఎందుకు ఉంటుందో తెలుసా..?





ప్రతి హిందూ దేవాలయంలో ప్రధాన గోపురం దాటి లోపలికి అడుగు పెట్టగానే మనకు మొదట దర్శనమిచ్చేది 'ధ్వజ స్తంభం'. బంగారు లేదా వెండి తొడుగులతో, గంటలతో అలంకరించబడి నిటారుగా ఉండే ఈ స్తంభం చుట్టూ ప్రదక్షిణ, నమస్కారం చేసిన తర్వాతే మనం మూలవిరాట్టును దర్శించుకోవడం ఆనవాయితీ. కేవలం ఆచారంగా భావించే ఈ ధ్వజస్తంభం వెనుక.. అద్భుతమైన పౌరాణిక, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక రహస్యాలు దాగి ఉన్నాయని మీకు తెలుసా తెలియదా.. అయితేనేమి అవేవో ఇప్పుడు తెలుసుకుందాం.. ఆగమ శాస్త్రం ప్రకారం, ధ్వజస్తంభానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. దీన్ని కేవలం ఒక కర్రగా కాకుండా విగ్రహ ప్రతిష్ఠతో సమానంగా భావిస్తారు. మన పెద్దలు "దేహమే దేవాలయం" అని చెప్పారు. దాని ప్రకారం ఆలయ నిర్మాణాన్ని మానవ శరీర నిర్మాణంతో పోలుస్తారు. ఇక్కడ ధ్వజస్తంభం ఆలయానికి వెన్నెముక వంటిది. గర్భగుడి ముఖం అయితే, ధ్వజస్తంభం హృదయంగా పరిగణించబడుతుంది. ఇక ఆగమ సంప్రదాయం ప్రకారం.. దైవశక్తి ఐదు రూపాలలో ఐదు చోట్ల ఉంటుంది. అవేంటంటే.. మూలవిరాట్టు (ప్రధాన విగ్రహం), ఉత్సవమూర్తి (ఊరేగింపు విగ్రహం), పాదుకలు, అర్చకుడు, చివరిగా ధ్వజస్తంభంలో. అందుకే ధ్వజస్తంభంను జీవధ్వజం లేదా దారుబేరం అని కూడా అంటారు. భగవంతుని చూపులు నిరంతరం ఈ స్తంభంపై పడటం వలన దీనికి అపారమైన శక్తి లభిస్తుంది. షోడశోపచార పూజా విధానం, నిత్య హారతులు, నైవేద్యాలు వంటి ఉపచారాలు ధ్వజస్తంభానికి కూడా జరగాలి. ధ్వజస్తంభం ఉంటేనే అది ఆలయంగా పరిగణించబడుతుంది. లేకపోతే అది కేవలం మందిరం అవుతుంది. ఇక వైజ్ఞానిక కోణంలో చూసినట్లైతే.. పండితులు, శాస్త్రజ్ఞులు ధ్వజస్తంభాన్ని ఒక శక్తి వాహక వ్యవస్థగా చెబుతారు. ధ్వజస్తంభం యంత్రాలు, మంత్రాల సహాయంతో నిర్మించబడుతుంది. ఇది ప్రకృతిలోని విద్యుత్, అయస్కాంత శక్తిని గ్రహిస్తుంది.

ఇక సైన్స్ ప్రకారం మాత్రం.. ఈ స్తంభం భూమిపై ఉన్నటువంటి అయస్కాంత శక్తిని గ్రహించి దానిని గుడి ప్రాంగణం ద్వారా గర్భగుడిలోకి ప్రసరింపజే స్తుందని చెబుతారు. ఇక భక్తులు గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి, ఆ శక్తి కేంద్రం (ధ్వజస్తంభం) వద్ద కొంత సమయం కూర్చోవడం ద్వారా, ఆ ప్రాంతంలో ఉన్న సానుకూల శక్తి (పాజిటివ్ ఎనర్జీ) వారిలోకి ప్రవేశించి ఉత్తేజపరుస్తుంది. ఇది మానసిక సమస్యలను దూరం చేస్తుంది. ఇక పౌరాణిక నేపథ్యంలో చూసినట్లయితే.. ధ్వజస్తంభం ఆవిర్భావం వెనుక మయూరధ్వజుడు అనే గొప్ప దాత కథ ఉంది. ధర్మరాజు అశ్వమేధ యాగం చేస్తున్నప్పుడు, శ్రీకృష్ణుడు అతని దాన గుణాన్ని పరీక్షించడానికి నిర్ణయించుకుంటాడు. దానితో శ్రీకృష్ణుడు, ధర్మరాజుతో కలిసి వృద్ధ బ్రాహ్మణుల రూపంలో మణిపురం చేరి రాజు మయూరధ్వజుని దర్శిస్తారు. తమ కుమారుడిని పట్టుకున్న సింహం, మయూరధ్వజుని శరీరంలో సగ భాగం తనకు ఆహారంగా కావాలని కోరిందని అబద్ధం చెప్తారు. దానికి మయూరధ్వజుడు వెంటనే అంగీకరించి తన భార్యాపుత్రులతో తన శరీరాన్ని సగానికి కోయమని చెబుతాడు. దానం ఇస్తుండగా.. అతని ఎడమ కంటి నుంచి నీరు కారడం చూసి ధర్మరాజు ఆశ్చర్యపోగా, మయూరధ్వజుడు మాత్రం "నా కుడి భాగం పరోపకారా నికి ఉపయోగపడింది, కానీఆ భాగ్యం తనకెందుకు దక్కలేదని నా ఎడమ కన్ను బాధతో కన్నీరు కారుస్తోంది" అని వివరిస్తాడు. ఇక మయూరధ్వజుని దానశీలతకు మెచ్చిన శ్రీకృష్ణుడు తన నిజరూపాన్ని చూపి అతని కోరిక మేరకు "నీ శరీరం నశించినా నీ ఆత్మ పరోపకా రార్థం ఉపయోగపడేలా, నిత్యం నా ముందు ఉండేలా అనుగ్రహిస్తున్నా ననివరంఇచ్చాడు. ఆనాటి నుంచీ ప్రతి దేవాలయం ముందు మయూర ధ్వజుని గుర్తుగా ధ్వజస్తంభాలు వెలిశాయి. ఈస్తంభాలను ఆశ్రయించిన అతనిఆత్మ నిత్యం దైవ సాన్నిధ్యంలో ఉంటుంది. ముందు ధ్వజస్తంభాన్ని దర్శించి ప్రదక్షిణ చేసిన తర్వాతే ప్రజలు తమ ఇష్టదైవాలను దర్శించుకోవడం సాంప్రదాయంగా మారింది. ధ్వజస్తంభం వల్ల భక్తులకు లభించే గొప్ప సౌలభ్యం ఏమిటంటే భక్తులు ఆలయానికి చేరే సమయానికి వేళ దాటి ఆలయ ద్వారాలు మూసివేసినా దిగులు పడనవసరం లేదు. ధ్వజస్తంభ దర్శనంతోనే దైవ దర్శనం పొందిన ఫలితం లభిస్తుందని మన శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే ధ్వజస్తంభం లేని దేవాలయాన్ని స్వాములు, సన్యాసులు ఆలయంగా పరిగణించరు. మన పూర్వీకులు ఒక ఆచారాన్ని పెట్టారంటే దాని వెనుక కచ్చితంగా గొప్ప సైన్స్, పురాణ నేపథ్యం ఉంటుందనడానికి ధ్వజస్తంభమే ఒక సజీవ నిదర్శనం.

# కాకాణి... ఓవర్... ఇప్పుడు అనిల్




**నెల్లూరు,తెలంగాణ దిశ :**నెల్లూరులో మరో వైసీపీ కీలక నేత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. కూటమి హిట్ లిస్ట్‌లో ఉన్న లీడర్లలో మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ కూడా ఒకరని టీడీపీ నేతలు ఆఫ్ ది రికార్డులో చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ఓడినప్పటి నుంచి నెల్లూరుకు దూరంగా ఉంటూ తన పని తాను చేసుకుంటున్నారు అనిల్‌కుమార్ యాదవ్. అయితే లేటెస్ట్‌గా మైనింగ్ కేసులో అనిల్‌కుమార్‌కు ఉచ్చు బిగిసేలా కనిపిస్తోంది. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలతో వందల కోట్లు పోగేశారని ఆరోపిస్తూ నెల్లూరుకు చెందిన వైసీపీ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్నారురుస్తుం మైన్స్ తవ్వకాల్లో నెల్లూరు జిల్లాకు చెందిన మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇప్పటికే అరెస్ట్ అయి జైలులో ఉన్నారు. ఇక వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకుడు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు హైదరాబాద్లో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఉచ్చు బిగిస్తున్నట్లు చెబుతున్నా రు. ఇప్పుడు శ్రీకాంత్ రెడ్డి వాంగ్మూలం ఆధారంగా అనిల్ కుమార్ యాదవ్‌పై చర్యలు తీసుకుంటే నెల్లూరులోని ముఖ్యమైన ఇద్దరు నేతలు ఇరుక్కున్నట్లేనని అంటున్నారు. అక్రమ క్వార్ట్జ్ తవ్వకాలతో సంపాదించిన సొమ్ముతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినట్లు శ్రీకాంత్ రెడ్డి విచారణలో చెప్పారంటున్నారు. లీజు గడువు ముగిసినా రుస్తుం మైన్ నుంచి క్వార్ట్జ్ తీశామని..మాజీ మంత్రి కాకాణి, అనిల్ కుమార్ యాదవ్ అండతో గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో మామూళ్లు వసూలు చేశామని శ్రీకాంత్ రెడ్డి వాంగ్మూలం ఇచ్చారటటన్ను క్వార్ట్జ్‌కు రూ. 7వేల నుంచి రూ. 10 వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలిందని చెబుతున్నారు. మైనింగ్ ద్వారా వసూలు చేసిన డబ్బుతో భారీగా భూములు కొని,వందల ఎకరాల భూమిలో రియల్ వెంచర్లు వేశారనే అలిగేషన్ ఉంది. అక్రమ మైనింగ్ కేసులో ఇప్పటికే 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో కాకాణి 2 నెలలుగా రిమాండ్లో ఉన్నారు. త్వరలోనే అనిల్‌కుమార్ యాదవ్‌కు అరెస్టు చేస్తారని ప్రచారం జరుగుతోంది.మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ముందు నుంచి టీడీపీకి టార్గెట్‌గా ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. 2014లో టీడీపీ పవర్‌లో ఉన్నప్పుడు అపోజిషన్‌లో ఆయన చేసిన హడావుడి ఒక ఎత్తు అయితే. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక మంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్, పవన్‌ను ఉద్దేశించి అనిల్ కుమార్ చేసిన వ్యాఖ్యలు కూటమి ఇంకా మరిచిపోలేదంటున్నారు.టైమ్ చూసి.. అన్ని ఆధారాలు దొరికినప్పుడు ఏదో ఒక కేసులో అనిల్‌కుమార్‌ను రౌండప్ చేస్తారని కూటమి పవర్‌లోకి వచ్చినప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది. అయితే శ్రీకాంత్‌రెడ్డి అరెస్ట్‌తో అనిల్ కుమార్ వసూళ్ల దందా..అక్రమ మైనింగ్ వ్యాపారం మొత్తం వెలుగులోకి వచ్చిందని అంటున్నారు. పక్కా ఆధారాలు దొరికాయని.. శ్రీకాంత్‌రెడ్డి వాంగ్మూలంతో అనిల్‌కుమార్ ఇరికిపోవడం పక్కా అన్న ప్రచారం బయలుదేరింది. ఈనేపథ్యంలోనే ఈ వీకెండ్‌లో అనిల్‌కుమార్ అరెస్ట్ ఉండొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఏం జరగబోతుందో చూడాలి మరి.

# బ్రిటన్‌తో ఒప్పందం.. ప్రజారోగ్యానికి దెబ్బ

## అధిక కొవ్వు, చక్కెర ఉత్పత్తులపై సుంకాలు రద్దు

న్యూఢిల్లీ : బ్రిటన్‌తో ప్రధాని నరేంద్ర మోడి కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారతీయుల ప్రజారోగ్యాన్ని దెబ్బతీయనుందనే ఆందోళనలు నెలకొన్నాయి. ఈ ఒప్పందం బ్రిటన్ నుండి బిస్కెట్లు, చాక్లెట్లు, సాఫ్ట్ డ్రింక్స్ వంటి అధిక కొవ్వు, చక్కెర, ఉప్పు (హెచ్ఎఫ్ఎ స్ఎస్) ఉత్పత్తులను సుంకం లేకుండా దిగుమతి చేసుకోవడానికి అనుమతించింది. దీనివల్ల ఈ ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. తక్కువ ధరలు, మార్కెటింగ్, ప్రకటనల ప్రచారాలతో ఈ ఉత్పత్తుల వినియో గం అమాంతం పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇవి ముఖ్యంగా ఊబకాయం, మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులను పెంచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు మెక్సికో గుణపాఠం..: మెక్సికో, అమెరికా, కెనడా మధ్య 1992లో నార్త్ అమెరికన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరిగింది. అనంతరం మెక్సికో బలమైన ప్రజారోగ్య రక్షణ చర్యలను అమలు చేయడంలో విఫలమైంది. దీంతో చౌకగా సాఫ్ట్ డ్రింక్స్, స్నాక్స్, ప్రాసెస్డ్ ఫుడ్స్ దిగుమతులు భారీగా పెరిగాయి. హెచ్ఎఫ్ఎస్ఎస్ ఉత్పత్తుల వినియో గం పెరిగింది. ఫలితంగా మెక్సికోలో ఊబకాయం, మధుమేహం వంటి ఆహార, సంబంధిత వ్యాధులు విపరీతంగా పెరిగాయి. దీన్ని అధిగమించడానికి 2014లో మెక్సికో 'సోడాటాక్స్', ప్యాకెట్లపై హెచ్చ రిక లేబుల్స్‌వంటి కఠిననియంత్రణలను ప్రవేశపెట్టింది. తద్వారా ఈ సమస్యను కొంత నియంత్రించగలిగింది. బ్రిటన్‌లో హెచ్ఎఫ్ఎస్ ఎస్ఉత్పత్తులపై కఠిన నియంత్రణలుఅమల్లో ఉన్నాయి. అక్కడి అహార ఉత్పత్తుల ప్యాకింగ్‌లపై కొవ్వు, చక్కెర, ఉప్పు స్థాయిలను రంగుల ద్వారా సూచిస్తుంది. ఇది వినియోగదారులకు ఆరోగ్యకరమైన



ఎంపిక లు చేసుకోవడానికి, అప్రమత్తంగా ఉండటానికి సహాయ పడుతాయి.భారత నియంత్రణ సంస్థలు విఫలం: మెక్సికో, యుకె తరహాలో భారత్‌లో ఇలాంటి నియంత్రణలు లేకపోవడం లేదా ఉన్నవి సమర్థవంతంగా అమలు కాకపోవడం ఆందోళన కలిగించే అంశం. ఇక్కడ జంక్ ఫుడ్ ప్రకటనలపై ఎలాంటి బైండింగ్ ఆంక్షలు లేవు. పిల్లలను లక్ష్యంగా చేసుకునే చాకిలేట్ల వంటి ప్రకటనలపై నియంత్రణలు సమర్థవంతంగా అమలు కావడం లేదు.

భారత్‌లో తప్పుదారి పట్టించే ప్రకటనలను గుర్తించడంలో లేదా శిక్షలు విధించడంలో నియంత్రణ సంస్థలు విఫలమవుతున్నా యి. బ్రిటన్ ఉత్పత్తుల దిగుమతి, వినియోగం పెరగడం వల్ల ప్రజారోగ్యానికి సవాళ్లు ఏర్పడే అవకాశం ఉంది. యుకెలో ఉన్నట్లుగా బలమైన నియంత్రణలు, ప్యాకెట్లపై హెచ్చరిక సమాచా రం, ప్రకటనలపై ఆంక్షలు, పన్నుల వంటి చర్యలు భారత్‌లోనూ అమలు చేయకపోతే, మెక్సికోలో చూసినట్లుగా ఆరోగ్య సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## రోజూ పరగడుపునే 2 తులసి ఆకులను

# నమిలి తినడం మరిచిపోకండి..

సాధారణంగా చాలా మంది ఇండ్లలో తులసి చెట్టు ఉంటుంది. హిందువులు తులసి చెట్టును పవిత్రంగా భావించి పూజలు కూడా చేస్తుంటారు. అయితే ఆయుర్వేదంలో తులసికి ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. దీన్ని క్వీన్ ఆఫ్ హెర్బ్స్‌గా పిలుస్తారు. ఈ మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాలను తయారు చేయడంలోనూ తులసి ఆకులను ఉపయోగిస్తారు. తులసి ఆకులను 2 లేదా 3 తీసుకుని రోజూ ఉదయం పరగడుపునే నమిలి తింటుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తులసి ఆకుల్లో అడాప్టొజెనిక్ గుణాలు ఉంటాయి. అంటే ఈ ఆకులను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట ప్రశాంతంగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

సీజనల్ వ్యాధులకు చెక్..: తులసి ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధికంగా ఉంటుంది. యూజినాల్ అనే సమ్మేళనం కూడా అధికంగానే ఉంటుంది. అందువల్ల తులసి ఆకులు యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఆకులను తింటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, రోగాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి సైతం త్వరగా కోలుకుంటారు. తులసి ఆకులతో తయారు చేసే ఔషధాలను శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు సైతం ఉపయోగిస్తున్నారు. ఈ ఆకులను తింటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాసనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి.

దయాబెటిస్ ఉన్నవారికి..: తులసి ఆకులను పరగడుపునే తింటుంటే జీర్ణశక్తి పెరుగుతుంది. ఈ ఆకులను తినడం వల్ల పలు జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. దీంతో అజీర్తి ఏర్పడదు. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. తులసి ఆకులను తినడం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు బయటకు పోతాయి. ముఖ్యంగా జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపిస్తుంది. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఈ ఆకులను పరగడుపునే తింటుంటే మలబద్దకం తగ్గుతుంది. షుగర్ ఉన్నవారికి తులసి ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచేలా చేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు రోజూ ఈ ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

దంతాలు, చిగుళ్లకు..: తులసి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉన్న కారణంగా గుండెకు ఎంతో మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గేలా చేస్తాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. తులసి ఆకులను నోట్లో వేసుకుని బాగా నమిలి తింటుంటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది.

# ప్రొఫెసర్ ఎంత పనిచేశాడో...?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్ జేఎన్‌టీయూలో ఓ ప్రొఫెసర్ చేసిన పొరపాటుతో 138 మంది విద్యార్థులు తమ చివరి సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సబ్జెక్టు జవాబు పత్రాలను తప్పు ప్రశ్నపత్రంతో దిద్దడమే దీనికి కారణం. ఓ విద్యార్థి ఫిర్యాదుతో తప్పును గుర్తించిన అధికారులు, సరిచేసిన ఫలితాల ను ప్రకటించారు. దీంతో ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణుల య్యారు, అయితే ప్రొఫెసర్ నిర్లక్ష్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జేఎన్‌టీయూలో ఓ ప్రొఫెసర్ చేసిన చిన్న తప్పు కారణంగా మూడు కాలేజీలకు చెందిన 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. పరీక్షా ఫలితాలు ఆలస్యంగా వెలువడ టం, అందులోనూ తమ పిల్లలు కీలకమైన సబ్జెక్టులో ఫెయిల్ కావటం తెలిసి తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. ఓ విద్యార్థి చేసిన ఫిర్యాదుతో పొరపాటును అధికారులు గుర్తిం చిన అధికారులు ఫలితాలను సరిచేసి తిరిగి ప్రకటించారు.వివరాల్లోకి వెళితే.. గత నెలలో జరిగిన జేఎన్‌టీయూ బీటెక్ నాలుగో ఏడాది రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఈ నెల 17న విడుదల చేశారు. ఈ ఫలితాల్లో చివరి ఏడాదిలో ఉండే క్రెడిట్ బేస్డ్ సబ్జెక్ట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ లో శ్రీదత్త, మల్లారెడ్డి, షాదన్ కాలేజీలకు చెందిన 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఇంజినీరింగ్ చివరి సంవత్సరంలో ఉన్న విద్యార్థులు కీలకమైన సబ్జెక్టులో ఫెయిల్ అవ్వడం వారిని తీవ్ర మనోవేదనకు గురిచేసింది. దీనివల్ల తమ భవిష్యత్తు, ఉన్నత విద్య అవకాశాలు దెబ్బతింటాయని ఆవేదన చెందారు.శ్రీదత్త కాలేజీకి చెందిన ఒక విద్యార్థికి ఈ ఫలితాలపై అనుమానం వచ్చి జేఎన్‌టీయూ పరీక్షల విభాగానికి మెయిల్ చేశాడు. ఇఎం సబ్జెక్టులో ఇంతమంది ఫెయిల్ అవ్వడానికి అవకాశం లేదని, మరోసారి ఫలితాల ను చెక్ చేయాలని కోరాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఫలితాల ను తనిఖీ చేయగా.. నిజంగానే 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు గుర్తించారు. ఆ తర్వాత వారి జవాబు పత్రాలను పరిశీలించ గా.. వాటిని దిద్దిన ప్రొఫెసర్ ఘోరమైన పొరపాటు చేసినట్లు తేలింది. పరీక్ష ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో వేర్వేరు ప్రశ్నపత్రాలతో ఎగ్జామ్ నిర్వహించారు. అయితే ఆ ప్రొఫెసర్ ఉదయం ప్రశ్నపత్రం తోనే సాయంత్రం సెషన్ జవాబు పత్రాలను కూడా దిద్దినట్లు గుర్తించారు.ఈ తప్పిదాన్ని గుర్తించిన వెంటనే.. అధికారులు సాయంత్రం ప్రశ్నాపత్రంతో జవాబు పత్రాలను మళ్ళీ దిద్దించారు. ఫలితంగా, ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. గురువారం రాత్రి సరిచేసిన ఫలితాల ను తిరిగి ప్రకటించారు. ఈ వార్త తెలియగానే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

ఒక ప్రొఫెసర్ నిర్లక్ష్యం కారణంగా ఇంతమంది విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురికావడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన జేఎన్‌టీయూ పరీక్షల పర్యవేక్షణలో లోపాలను ఎత్తి చూపిందని అంటున్నారు.

# ఇదా 'సంక్షేమం'?



రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని నిలదీయడంతో సాంఘిక సంక్షేమ వసతి గృహాల దుస్థితి మళ్లీ చర్చలోకి వచ్చింది. పేద విద్యార్థులకు కనీస వసతులు కల్పించటంలో మన పాలకులు ఎంత నిర్లక్ష్యంగా, నిర్పూచీగా వ్యవహరిస్తారో చెప్పటానికి హైకోర్టు ధర్మాసనం ఉదహరించిన లెక్కలే సాక్ష్యం. మచ్చుకు ఐదు హాస్టళ్లను పరిశీలిస్తేనే ఇన్ని వైఫల్యాలూ, విస్తు పోయే విషయాలూ బయటపడ్డాయి. మారుమూల మండలాల్లో, గిరిజన ప్రాంతాల్లో వసతి గృహాలను సందర్శిస్తే మరిన్ని దుర్భర పరిస్థితులు కళ్లకు కడతాయి. నామమాత్రపు నిధుల కేటాయింపుతో, అరకొర వసతుల కల్పనతో సంక్షేమ విద్యార్థులు ఎలాంటి సమస్యల మధ్య చదువుకోవాల్సి వస్తుందో తెలిసొస్తుంది. అసలు ఇవి చదువుకు ఆసరా కేంద్రాలా ? లేక చిన్నపాటి కారాగారాలా ? అన్న సందేహాన్ని కలిగిస్తాయి. రాష్ట్రంలోని దాదాపు ఐదు వేల సంక్షేమ హాస్టళ్లలో ఆరు లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ విద్యార్థుల కోసం ఎన్ని నిధులు కేటాయిస్తున్నారో, ఏయే వసతులు కల్పిస్తున్నారో, క్షేత్రస్థాయి పరిస్థితులు ఎలా ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియంది కాదు. రెండొందల మంది విద్యార్థులకు రెండే టాయిలెట్లు ఉండడం, 16 మంది విద్యార్థులు ఒకే గదిలో పడుకోవాల్సి రావడం హైకోర్టు నియమిత బృందం పరిశీలనలో వెల్లడైన నిజాలు. ఆ కమిటీ సందర్శించని వేలాది హాస్టళ్లలోనూ ఇదే దుస్థితి ఏళ్ల తరబడి కొనసాగుతోంది. చుట్టూ రక్షణ గోడ లేకపోవడం, వాష్‌రూముల కొరత, తాగునీటి ఇబ్బందులు, స్నానానికి సమీప వాగులను ఆశ్రయించటం, అన్నంలో పురుగులు, కిటికీలు తలుపులూ సరిగ్గా లేని గదులూ.. రాష్ట్రంలో ఏ సంక్షేమ హాస్టల్‌ను సందర్శించినా ఇందులో రెండో, మూడో సమస్యలు తారసపడకుండా ఉండవు. చలికాలంలో నేల మీద పడుకొని గజగజా వణకటం తప్ప వేరే ఏర్పాట్లు లేని వసతి గృహాలు ఎన్నో! 'మీ పిల్లలనైతే ఇలాగే పడుకోబెడ తారా?' అంటూ హైకోర్టు ధర్మాసనం సంబంధించిన అధికారులను, తద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయటంలో ఆవేదనతో కూడిన ఆగ్రహం ఉంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వమూ, అధికార యంత్రాంగమూ నిండు మనసుతో స్వీకరించి, తదనుగుణంగా స్పందిస్తాయా అన్నది సందేహమే! ఎందుకంటే- స్వయంగా హైకోర్టు ఇలా జోక్యం చేసుకొని, ప్రశ్నించటం, పరిస్థితిని చక్కదిద్దమని ఆదేశించటం ఇదే మొదటిసారి కాదు. గతేడాది కూడా ఒక కేసులో తీర్పునిస్తూ- సంక్షేమ హాస్టళ్లను ఎంత బాధ్యతాయుతంగా నిర్వహించాలో చాలా వివరణాత్మకంగా సూచనలు చేసింది. వాటిని ఆచరించటంలో పాలకుల పట్టింపులేని తనం నేటికీ కొనసాగుతూనే ఉంది.

నయా ఉదారవాద ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాక %-% సంక్షేమానికి కోత పెట్టటం, కార్పొరేట్లకు దోచి పెట్టటం ప్రభుత్వాలకు ఒక అలవాటుగా మారిపోయింది. ఇందులో భాగమే అరకొర నిధులతో హాస్టళ్లను నిర్వహించటం, విద్యార్థులు అవస్థలతో సతమతమవుతున్నా తమకేమీ పట్టనట్టు వ్యవహరించటం. ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థి సంఘాలు హాస్టళ్లలో సర్వేలు నిర్వహించి, సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తున్నాయి. ఇప్పుడు హైకోర్టు ప్రస్తావించిన సమస్యలు వంటి వాటినే సోదాహరణంగా అధికారుల ముందు ఏకరువు పెడుతున్నాయి. యూనివర్సిటీల్లో, ట్రిపుల్ ఐటిల్లో, సంక్షేమ హాస్టళ్లలో కొలువై ఉన్న సమస్యలపై ఏటా విద్యార్థులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. చదువుకోవాల్సిన విద్యార్థులు కనీస వసతులపై పోట్లాడాల్సిన స్థితిలోకి ప్రభుత్వ నిర్వాహకమే నెట్టి వేస్తోంది. హైకోర్టు తాజా జోక్యంతోనైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలి. విద్యార్థులు నిశ్చింతగా చదువుకునే వాతావరణాన్ని కల్పించాలి. జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలి. హాస్టళ్లకు రక్షణ గోడలు, అవసరమైనన్ని మరుగుదొడ్లు, గదులుబీ విద్యార్థినులకు ప్రత్యేక రక్షణ వంటివి ఏర్పాటు చేయాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలి. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణను మొక్కుబడిగా తీసుకోకుండా- మెరుగైన సమాజ నిర్మాణానికి అది అత్యంత కీలకమైన బాధ్యతగా తీసుకోవాలి. అప్పుడే బడుగు, బలహీన వర్గాల బతుకుల్లో విద్యా ప్రకాశం వెల్లివిరిస్తుంది.

## దారి మళ్లుతున్న

# ఇందిరమ్మ ఇసుక..?!

కరీంనగర్, : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక తరలించే వేసులుబాటు కల్పించింది. ఈ నిబంధనలను ఆసరాగా చేసుకొని కొంతమంది జేబులు నింపుకుంటున్నారు. వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలోని మూసి వాగు నుండి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పేరిట పరిమిషన్ తీసుకొని వేరొక చోట అమ్ముకొని దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా తరలించి మార్కెట్లో విక్రయించి సొమ్ము కూడాబెట్టుకుంటున్నారు. ఇదంతా తెలిసినప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు పంచాయతీ కార్యదర్శి ఇల్లు మంజూరైనట్లు తహసిల్దార్ కు తెలియజేస్తారు. దీంతో తహసిల్దార్ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వ్యక్తికి ఇసుక కొరకు అనుమతులు ఇస్తారు. అనుమతి తీసుకున్న వారికి మాత్రమే ఇసుకను తరలించాలని నిబంధనలు ఉంటాయి.కానీ అనుమతి ఒకచోట అన్లోడింగ్ మరొకచోట చేస్తూ దళారులు ధనార్జనే ధ్యేయంగా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. మండలంలోని రావులపెంట వాగు నుంచి గత కొద్ది రోజులుగా ఇందిరమ్మ ఇళ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా పగలు రాత్రి తేడా లేకుండా అధికారుల కనుసన్నల్లోనే సాగుతుందని స్థానికులు బాహాటంగానే చెబుతున్నారు.అనుమతుల పేరిట ఆదివారం కూడా జోరుగా ఇసుక రవాణా చేస్తున్నారు. ప్రకృతి సంపదను దర్జాగా దోచుకుపోతున్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఊపందుకోవడంతో ఇసుక ధరలకు రెక్కలు వచ్చాయి. రోజురోజుకు ఇసుక ధరలు పెరుగుతుండడంతో సామాన్యుల పరిస్థితి దయనీయంగా మారింది. మూసి వాగు నుంచి ఇందిరమ్మ ఇళ్ల పేరిట ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఇల్లు నిర్మించుకునే క్రమంలో దగ్గరలోని వాగు నుంచి పర్మిషన్ తీసుకుంటే.. రూ . 2500 ట్రాక్టర్ ఇసుక విక్రయించాల్సి ఉంది.కానీ అక్రమంగా రూ .500 నుంచి 1000 రూపాయలు తీసుకుంటున్నారు. ట్రాక్టర్ యజమానులు పర్మిషన్ల సాకుతో సాకుగా చూపుతూ ఇతరులకు ఒక్కొక్క ట్రాక్టర్ కు రూ.5000 వేల చొప్పున అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అదనంగా 2000 రూపాయలు రావడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను వదిలేసి బయటి వ్యక్తులకు ఇసుక విక్రయించేందుకు ట్రాక్టర్ యజమానులు మొగ్గుచూపుతున్నట్లు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకుని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇసుక అందేలా చూడాలని ఇందిరమ్మ లబ్ధిదారులతోపాటు, ప్రజలు కోరుతున్నారు.

# దెబ్బతిన్న పత్తి పంట..!



కారేపల్లి: ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో వందల ఎకరాల్లో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. మూడు రోజులపాటు కురిసిన భారీ వర్షాల కారణంగా దిగుబడికి వచ్చిన పత్తి తడిసి ముద్దయింది. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత పత్తి క్రమంగా నల్లబడుతుండటంతోఅన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి అధిక పెట్టుబడులతో సాగు చేసిన పత్తి పంట అకాల వర్షం వల్ల దెబ్బతినడంతో కన్నీరు మున్నీరవుతున్నారు. సగానికి పైగా దిగుబడులు తగ్గడంతోపాటు చేతికందిన పత్తి దూది వాన నీళ్లకు తడిసినేల పాలవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి వైపరీత్యానికి నష్టపోయిన పత్తి మినహాయించి మిగిలిన పత్తిని దిగుబడి చేసుకునేందుకు సిద్ధమవ్వగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయాలు జరుపుకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలను పెట్టి పత్తి తీసినప్పటికీ కొనేవారు లేకపోవడంతో నల్లబడి పోతున్నదని ఆందోళన చెందుతున్నారు.

## పత్తాలేని వ్యవసాయ అధికారులు

పత్తాలేని వ్యవసాయ అధికారులు..: వర్షాల వల్ల వందల ఎకరాల లోపతిపంట దెబ్బతిన్న సంగతి తెలిసిందే. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తామని ప్రకటించింది. అయితే క్షేత్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంట నష్టాలను అంచనా వేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు పత్తాలేరని ప్రజలు ఆరోపిస్తున్నారు. కార్యాలయాల్లోనే కూర్చొని తప్పుడు లెక్కలతో నష్టపోయిన రైతులకు అన్యాయం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా కారేపల్లి మండల కేంద్రంలో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రంలో తేమ శాతం ఎక్కువగా ఉండడంతో సిబ్బంది తిరస్కరిస్తున్నారు.

పత్తి పంటకు నష్టం వాటిల్లలేదు..: ఇటీవల మండలంలో కురిసిన తుఫాన్‌కు ఎక్కడా పత్తి పంటకు నష్టం వాటిల్ల లేదని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. మండల వ్యాప్తంగా 25వేల ఎకరాలలో రైతులు పత్తి పంట సాగు చేశారని చెప్పారు. వర్షాలకు 0.33శాతం పత్తి దెబ్బతింటే నష్టం జరిగినట్లు పరిగణలోకి తీసుకోవడం జరగదని వెల్లడించారు. జిల్లా మొత్తంలో ఇదే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు మున్సిపాలిటీ వారి వినూత్న కార్యక్రమం..




జమ్మికుంట: జమ్మికుంట, నుండి హుజూరాబాద్ వైపుగా వెళ్ళే దారిలో డివైడర్స్ కు వాహనదారులు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రహించి సాలిడ్ వేస్ట్ రూల్స్ ప్రకారం రెడ్యూస్, రియూస్, రీసైక్లింగ్ నుండి జమ్మికుంట మున్సిపా లిటి వాహనాలకు ఉపయోగం లేని వాహనాల టైర్లతో డివైడర్స్ కు కొటేషన్ లతో గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట నుండి హుజూరాబాద్‌కు వెళ్లే డివైడర్స్ సమీపంలోచాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వాటిని అరికట్టేందుకు మున్సిపల్ వాహనాల ఉపయోగం కానీ టైర్లను డివైడర్లకు రంగులతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పనికిరాని టైర్లను రీయూజ్ చేసి ఇటువంటి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అధిక నష్టం వాటిల్లకుండా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డిఆర్ సిసి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల పారిశుధ్య కార్మికులు వాటిని రీయూజ్ చేసి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వారికే అందే విధంగా చూస్తున్నామని, ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, కార్మికులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు..

# మినిట్‌మ్యాన్-3 క్షిపణి ప్రయోగం

## శక్తిమంతమైన క్షిపణిని పరీక్షించిన అమెరికా

కాలిఫోర్నియా: అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, అమెరికా తన అణు సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. కాలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నవంబర్ 5న 'మినిట్‌మ్యాన్-3' అనే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఇది కేవలం ఆయుధ వ్యవస్థల విశ్వసనీయతను అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని అధికారులు ప్రకటించినప్పటికీ, దీని వెనుక బలమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎస్ ఎయిర్ ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ ఈ ప్రయోగాన్ని ధ్రువీకరించింది.

ఈ క్షిపణి సుమారు 7,500 కిలోమీటర్లు ప్రయాణించి, పసిఫిక్ మహాసముద్రంలోని మార్షల్ దీవుల సమీపంలో ఉన్న రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ టెస్ట్ సైట్‌లోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని అధికారులు తెలిపారు. ఇది కేవలం వ్యవస్థల పనితీరు, వేగం, కచ్చితత్వాన్ని అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని,ఇందులో ఎలాంటి అణు వార్‌హెడ్‌లు ఉపయోగించలేదని పెంటగాన్ స్పష్టం చేసింది. రష్యా, చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, ఈ పోటీలో అమెరికా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో అధ్యక్షుడు ట్రంప్ ఈ పరీక్షలకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎలాంటి పేలుడు పదార్థాలతో కూడిన అణు పరీక్షలు నిర్వహించ బోమని అమెరికా ఇంధన శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందని నిపుణులు అంటున్నారు. మినిట్‌మ్యాన్-3 అమెరికా అమ్ములపొదిలో అత్యంత పురాతనమైన, భూమి నుంచి ప్రయోగించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. 1970ల నుంచి ఇది సేవలో ఉంది. నిమిషం వ్యవధిలోనే ప్రయోగించ గలదు కాబట్టే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది సుమారు 13,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి 400 క్షిపణులు ఉన్నాయి. 2030 నాటికి వీటి స్థానంలో కొత్త క్షిపణులను ప్రవేశపెట్టాలని అమెరికా యోచిస్తోం ది. ఈ ప్రయోగం అణ్వాయుధాల భయానక విధ్వంసాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన %దీ%83 అణు బాంబు సామర్థ్యం 1.2 మెగాటన్నులు. అంటే హిరోషిమా బాంబు కంటే 80 రెట్లు ఎక్కువ. ఇదిఒక నగరంపై పడితే 10-15కిలోమీటర్ల పరిధిలోని ప్రతిదీ బూడిదై పోతుంది. ఇటీవల, ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేయగల అణ్వాయుధాలు తమ వద్ద ఉన్నాయని అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. నిపుణుల అంచనా ప్రకారం, నాగరికతను నాశనం చేయడానికి 100-400 అణు వార్‌హెడ్‌లు చాలు. ఈ నేపథ్యంలో, మినిట్‌మ్యాన్-3 వంటి పరీక్షలు ఒకవైపు అమెరికా సైనిక సన్నద్ధతను చాటుకోవడానికే కాకుండా, ప్రత్యర్థి దేశాలకు ఒక హెచ్చరికగా కూడా ఉపయోగపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే



రామగుండం: రామగుండం కార్పొరేషన్ ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ రామగుండం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీని రామగుండం మున్సిపల్ ఆఫీసులో గుర్రం శ్రీనివాస్ గౌడ్ కలిసి సర్వేకు సంబంధించినటువంటి కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలలో రామగుండంఉందని పట్టణాలు గ్రామాలలో ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వే చేసినట్లు తెలిపారు. ప్రజల ఉపాధి స్థితిగతులపై నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా రామగుండం పట్టణంలో సర్వే ప్రారంభించామని గణంకశాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ప్రత్యేక ట్యాబ్ ద్వారా12 కుటుంబాలనుఎంపిక చేస్తామన్నారు.

# మొక్కల సంరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### పెగడపల్లి ఎంపీడీఓ ప్రేమ్ సాగర్

పెగడపల్లి: మొక్కల సంరక్షణలో తగు జాగ్రత్తలు, మెలకువలు తీసుకొని మొక్కలను సంరక్షించాలని, కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న వరి ధాన్యం ఒంగోలను వేగవంతం చేయాలని సిబ్బందికి పెగడపల్లి ఎంపీడీఓ ఇ. ప్రేమ్ సాగర్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి, కీచులాటపల్లి , ఎల్లాపూర్ గ్రామాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇ. ప్రేమ్ సాగర్‌సందర్శించి ఆయా గ్రామాల్లోని నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలను, వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. మొక్కల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వన సేవకులకు, క్షేత్ర సహాయకులకు పలు సూచనలు చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని పరిశీలించి మార్చురైజేషన్ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికుమార్ రెడ్డి, ఈజీఎస్ ఏపీఓ అనిల్ కుమార్, టిఏ నాని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నరేందర్, డి శ్రీనివాస్, క్షేత్ర సహాయకులు మల్లేశం, లక్ష్మి, కారోబార్ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సినిమా..

# రష్మిక విజయానందం



అగ్ర తారలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గత నెలలో నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే తమ నిశ్చితార్థం గురించి విజయ్, రష్మిక ఇప్పటివరకు ఎక్కడా స్పందించలేదు. ఎంగేజ్‌మెంట్ విషయంలో వారు గోప్యతను పాటిస్తున్నట్లు అర్థమవుతున్నది. ఈ ప్రేమజంట ఫిబ్రవరిలో పెళ్లిపీటలెక్కనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రష్మిక మందన్న ఎక్కడకు వెళ్లినా నిశ్చితార్థం తాలూకు ప్రశ్నలే ఎదురవుతున్నాయి. తనతాజా చిత్రం 'దిగర్ల్‌ఫ్రెండ్' ప్రమోషన్‌లో భాగంగా జగపతిబాబు నిర్వహిస్తున్న ఓ టాక్‌షోకు హాజరైంది రష్మిక మందన్న. ఈ సందర్భంగా ఆమె చేతికి ధరించిన నిశ్చితార్థ ఉంగరం అందరి దృష్టిని ఆకర్షించింది.

ఈసందర్భంగా 'విజయ్'అనే పేరున్న ముగ్గురుహీరోలను ఉదహరించిన జగపతి బాబు.. వారితో ఉన్న అనుబంధం గురించి చెప్పమని రష్మికను ఓ సరదా ప్రశ్న అడిగారు.

అందుకురష్మిక..విజయ్ దేవరకొండ అంటేస్నేహం,విజయ్ సేతుపతి అంటేఅభిమానం, దళపతి విజయ్ అంటే తన ఆల్‌టైమ్ అభిమానం అనిచెప్పింది. అప్పుడు జగపతిబాబు 'నువ్వునీజీవితంలో విజయాలతో పాటువిజయ్‌ని కూడా దక్కించుకున్నావ్' అంటూ రష్మికను ఆట పట్టించే ప్రయత్నం చేశారు. చేతికి ఉన్న ఉంగరాల గురించి అడిగినప్పుడు..అవి తన జీవితంలో చాలా ప్రత్యేకమని రష్మిక మందన్న చెప్పుకొచ్చింది.. ఈకార్యక్రమం ఆద్యంతం రష్మిక మందన్న హుషారుగా కనిపించింది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు రష్మిక మందన్న నిశ్చితార్థ శోభతో వెలిగిపోతున్నదంటూ కామెంట్స్ చేశా రు. రాహుల్ రవీంద్రన్ డైరెక్ట్ చేసిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకురానుంది.

# టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న మోనాలిసా..




కుంభమేళాలో పూసలు అమ్ముతూ సాధారణ జీవితం గడిపిన ఓ అమ్మాయి ఒక్కసారిగా సోషల్ మీడియాలో స్టార్‌గా మారింది. ఆమె పేరే మోనాలిసా. తేనెపట్టు వంటి కళ్లతో, చక్కని చిరునవ్వుతో, అమాయకమైన హావభావాలతో నెటిజన్ల హృదయాలను గెలుచుకుంది. మహాకుంభ్ మేళాలో పూసలు అమ్ముతుండగా ఆమె వీడియోలు వైరల్ కావడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. మధ్యప్రదేశ్‌కి చెందిన మోనాలిసా తన కుటుంబంతో కలిసి మహాకుంభ్‌మేళాకు వెళ్లి పూసల దండలు అమ్ముతుండగా కొందరు వ్యక్తులు ఆమెను వీడియో తీయడంతో ఆ వీడియో నెట్టింట వైరల్ అయింది. ఆక్షణం మోనాలిసా జీవితం మారిపోయింది.

ఆమెఅందం చూసి నెటిజన్లు ఫిదా అయ్యారు. వైరల్ అయిన కొద్దిరోజులకే బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా మోనాలిసాను గుర్తించి తన సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు.

"ది డైరీ ఆఫ్ మణిపూర్" చిత్రంలో మోనాలిసా నటించి వెండితెరపై అరంగేట్రం చేసింది. చిన్న పాత్ర అయినా ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకు ంది. తాజాగా మోనాలిసా తెలుగు సినిమా రంగంలోకి అడుగు పెట్టింది. ఆమె 'లైఫ్'అనే పాన్ ఇండియా చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.'క్రష్', 'ఇట్స్ ఓకే గురు' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న హీరో చరణ్ సాయి సరసన నటిస్తోంది. 'లైఫ్' సినిమా పూజా కార్యక్రమం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది.

ఈకార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. ఈ చిత్రాన్ని శ్రీవెంగమాంబ మూవీస్‌బ్యానర్‌పై అంజయ్య విరిగినేని, ఉషావిరిగినేని ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు. కుంభమే ళాలో పూసలు అమ్మిన అమ్మాయి ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో స్టార్‌గా మారడం నిజంగా స్ఫూర్తిదాయకం. మోనాలిసా అందం,వినయంతోపాటు ఆమె జీవిత ప్రయాణం ఇప్పుడు యువతకు ఆదర్శంగా మారుతోంది.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215